# వైఎస్ఆర్-అన్నమయ్య

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

శనివారం 07 అక్టోబర్ 2023


## టమోటా ధరలు పతనం ...ఆందోళనలో రైతాంగం



**మదనపల్లె, అక్టోబర్ 6 ప్రభాతవార్త :**

టమోటా ధరలు నెల రోజులుగా తగ్గు ముఖం పట్టడంతో రైతులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. శుక్రవారం మార్కెట్‌యార్డు లో పదికిలోల టమోటా బాక్స్ రూ.50నుంచి 74ల వరకు ధర పలకింది. కిలో రూ.5చొప్పున ధర ఉండ డంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. నెలరోజుల క్రితం అత్యధికంగా టమోటా ధరలు పలక డంతో రైతులు మదనపల్లె రెవెన్యూ డివిజన్ లో విస్తారంగా సాగు చేశారు. గిట్టుబాటు ధరలు కూడా లభించకపోవడంతో టమోటాలను రైతులు పొలాల్లోనే వదిలి వేస్తున్నారు. మదనపల్లె పరిసర ప్రాంతా ల్లో టమోటాలను రైతులు జీవనాధార పంటగా సాగు చేస్తారు. ఏడాది పొడవునా టమోటా సాగు అవుతూనే ఉంటుంది. గిట్టుబాట ధర కల్పించేందుకు ప్రభు త్వం చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు. టమోటా వ్యాపారా లావాదేవీలకు మదనపల్లె మార్కెట్ యార్డు రాష్ట్రంలోనే పేరు పొందింది. ఇక్కడ నుంచి తమిళనాడు, కర్నాటక, ఒడిస్సా రాష్ట్రాలకే కాకుండా వివిధ పట్టణ నగరా లకు టమోటాలు ఎగుమతి అవుతాయి. బయట ప్రాంతాల్లో టమోటాకు డిమాండ్ లేకపోవడంతో ధరలు తగ్గాయని వ్యాపారస్తులు చెబుతున్నారు.

## సునీల్ సాగర్‌కు డిపిఆర్ఓగా పదోన్నతి



**కడప అక్టోబర్ 6, ప్రభాతవార్త**

సమాచార పౌర సంబంధాల శాఖ కార్యాలయంలో ఏపీఆర్వోగా విధులను నిర్వ హిస్తున్న కె. సునీల్‌సాగర్ డివిజనల్ పిఆర్వోగా పదోన్నతి పొందారు. ఈ మేరకు సమాచార పౌర సంబం ధాల శాఖ కమీషనర్ వారి నుండి ఉత్త ర్వులు అందాయి. సదరు ఉత్తర్వుల మేరకు శుక్రవారం డివిజనల్ పిఆర్వోగా ఆయన భాద్యతలను స్వీకరిస్తూ.. జిల్లా సమాచార పౌర సంబం ధాల అధికారి పి. వేణుగోపాల్ రెడ్డికి జాయినింగ్ రిపోర్టును అందజేశారు. అనంతరం సునీల్ సాగర్ మాట్లాడుతూ.. పదోన్నతిపై తిరిగి ఇదే జిల్లాలో బాధ్యతలు చేపట్టడం సంతోషంగా ఉంద న్నారు. పై అధికారుల ఆదేశాలను, సూచనలను పాటిస్తూ , కార్యాలయంలోని ఇతర ఉద్యోగుల అందరి సహకారంతో కర్తవ్య నిబద్ధతతో విధులను నిర్వరిస్తానన్నారు. ఈ సందర్భంగా ఏఈ ఐఈ శ్రీనివాసరావు, డివిజనల్ పిఆర్వో మస్తాన్ సాహెబ్, పిఆర్వో రవికుమార్, ఏవిఎస్ నాగయ్య, పబ్లిసిటీ అసిస్టెంట్ ముని ప్రసాద్, ఇతర సిబ్బంది సునీల్ సాగర్‌కు అభినందనలు తెలియజేశారు.

# జగనన్న ఆరోగ్య సురక్ష పేదలకు గొప్ప వరం

### ఉప ముఖ్యమంత్రి, మైనార్టీ సంక్షేమ శాఖా మంత్రి అంజాద్‌బాష



**కడప అక్టోబర్ 6, ప్రభాతవార్త**

జగనన్న ఆరోగ్య సురక్ష'' కార్యక్రమం పేద ప్రజలకు గొప్పవరం లాంటిదని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎస్.బి. అంజాద్ భాష పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక పాత కడప ప్రాంత సమీపంలోని అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ వద్ద జిల్లా వైద్య ఆరోగ్యశాఖ, నగరపాలక సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో దేవుని కడప, గౌస్ నగర్, మసాపేట, పాత కడప ప్రాంతాలకు సంబంధించి జగనన్న ఆరోగ్య సురక్ష 5 వ క్యాంపు కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా అంజాద్ భాష మాట్లాడుతూ జగనన్న ఆరోగ్య సురక్ష'' కార్యక్రమం పేద ప్రజలకు గొప్ప వరం లాంటిదని, రాష్ట్ర ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలనే ఆలోచనతోనే ఈ కార్యక్రమాన్ని ప్రవేశ పెట్టడం జరిగిందని, ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. మహిళలకు సంబంధించి గైనకాలజిస్టులు, ఆర్థోపెడిక్ డాక్టర్లు, చిన్నపిల్లల నిపుణులు, ఉన్నారని, అలాగే కంటికి సంబంధించి, ఇతర ఐదు మంది డాక్టర్లు కూడా ఉన్నారన్నారు. ఈ శిబిరంలో వారి వారికి సంబంధించిన 11 రకాల పరీక్షలను కూడా వారికి నిర్వహించడం జరుగుతుందని అన్నారు. అవసరాన్ని బట్టి వారికి అన్ని పరీక్షలు ఇక్కడే నిర్వహించి వారికి తగు వైద్యం అందిస్తూ ఉచితంగా మందులు కూడా పంపిణీ చేయడం జరుగుతుందని అన్నారు. ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఒక చక్కటి కార్యక్రమాన్ని దేశంలో ఏ రాష్ట్రం చేపట్టలేని విధంగా మన రాష్ట్రంలో ప్రారంభించడం ఎంతో గర్వకారణంగా ఉందని అన్నారు. కడప నియోజకవర్గంలో నాగరాజు పేటకు సంబంధించి అర్బన్ హెల్త్ సెంటర్ ప్రాంతంలో మొదటి క్యాంపు నిర్వహించడం జరిగిందని అన్నారు. ఈ క్యాంపును తనతోపాటు నగర మేయర్, మున్సిపల్ కమిషనర్ ప్రారంభించడం జరిగిందన్నారు. ఈ శిబిరానికి పెద్ద ఎత్తున మహిళలు రావడం జరిగిందని వారందరికీ ఆరోగ్య రక్షనే ప్రభుత్వ ధ్యేయంగా అని బాధ్యత వహించడం జరుగుతుందని అన్నారు. తొలుత అంజాద్ భాష, అర్బన్ హెల్త్ సెంటర్ స్థల దాత జరుగు రామకృష్ణ రెడ్డీ జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని రిబ్బన్ కత్తిరించి ప్రారంభించారు. అనంతరం కార్యక్రమంలో ఏర్పాటు చేసిన ప్రతి స్టాల్‌ను పరిశీలించారు, స్టాలలోని వైద్యులతో, సిబ్బందితో అక్కడికి విచ్చేసిన రోగులతో వివరాలు అడిగి తెలుసుకొని కొన్ని సూచనలు ఆదేశాలు జారీ చేశారు. అనంతరం రోగులకు జగనన్న ఆరోగ్య సురక్ష కిట్స్ ను పంపిణీ చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర ఉప ముఖ్య మంత్రి మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎస్ బి అంజాద్ భాష తోపాటు టిటిడి బోర్డు మెంబర్ మసీమబాబు, సీనియర్ నాయకులు అఫ్జల్‌ఖాన్, నాయకులు నారపురెడ్డి సుబ్బారెడ్డి, తోట కృష్ణ , జరుగు రాజశేఖర్ రెడ్డి, మల్లికార్జున రెడ్డి, రమణా రెడ్డి, సహదేవ రెడ్డి, కార్పొరేటర్లు చెన్నయ్య, సుబ్బా రెడ్డి, సి. నాగ మణి, మహమ్మద్ ఆరీఫ్, ఇంచార్జి లు త్యాగరాజు, జహీర్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కె. నాగరాజు, డాక్టర్స్ జిల్లా అధ్యక్షులు శివా నాయక్, వైద్యులు వైద్యాధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రభుత్వ పథకాలు అర్హులకు అందాలి

### జగనన్నకు చెబుదాంలో ఎమ్మెల్యే, కలెక్టర్

**మదనపల్లె, అక్టోబర్ 6 ప్రభాతవార్త :**



ప్రభుత్వ పథకాలు అర్హులకు అందేలా చూడాలని జిల్లా కలెక్టర్ గిరీష పిఎస్ అన్నారు. శుక్రవారం పెద్దతిప్పసముద్రం ఎంపిడిఓ కార్యాలయ ఆవరణంలో జిల్లాకలెక్టర్ గిరీషా పిఎస్ అధ్యక్షతన జగనన్నకు చెబుదాం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారక నాథ్‌రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి ఎంతో ప్రతిష్టాత్మకంగా జగనన్నకు చెబుదాం కార్యక్రమాన్ని నిర్వహిస్తొందన్నారు. వీటిద్వారా వచ్చే అర్జీలు నిర్లక్ష్యం చేయకుండా అప్పటికప్పుడు పరిష్కరించాలని తెలిపారు. ముఖ్యమంత్రి నిరంతరం ప్రజాశ్రేయస్సుకు కృషి చేయడం జరుగుతోందన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి సచివాలయ వ్యవస్థ ద్వారా అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు అందించడం జరుగుతోందన్నారు. గ్రామాల్లో చిన్న చిన్న సమస్యలన్నీ పరనిష్కరించాలనే ఉద్దేశ్యంతో జగనన్నకు చెబుదాం కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతోందన్నారు. ఈ కార్యక్రమానికి జిల్లా యంత్రాంగం ఇక్కడికి రావడం జరిగిందన్నారు. అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి పథకాలు లబ్ధిచేకూర్చడమే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే ద్వారక నాథ్‌రెడ్డి అన్నారు. మండలస్థాయి జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో జిల్లా స్థాయి అధికారులు అందరూ ఇక్కడికి రావడం జరిగిందని, అర్జీదారులు వచ్చి సమస్యలన్నీ అర్జీరూపంలో తెలియజేసి పరిష్కరించుకోవాలన్నారు. పిటిఎం మండలం రంగసముద్రంకు చెందిన నాగయ్య తనకు వృద్యాప్య పెన్షన్ వస్తూ నిలిపి వేయడం జరిగిందని తిరిగి తనకు పెన్షన్ పునరుద్దరించాలని కోరారు. బూర్లపల్లె గ్రామానికి చెందిన కె.లక్ష్మిదేవి సదరం సర్టిఫికెట్ మంజూరు చేయించాలని, మడమూరు గ్రామానికి చెందిన లీలావతి తమ పొలానికి రోడ్డు సౌకర్యం కల్పించాలని, తుమ్మరకుంట గ్రామానికి చెందిన మల్లేష్ వికలాంగుల పెన్షన్ మంజూరు చేయించాలని అర్జీలు ఇచ్చారు. ఈ సమస్యలపై వచ్చిన అర్జీలను కలెక్టర్ స్వీకరించి సంబంధిత అధికారులుకు అందజేసి గడువులోపు పరిష్కరించాలని ఆదేశించారు. కార్యక్రమంలో జేసి పర్మాన్‌అహ్మద్‌ఖాన్, ఎంపిపి మహమ్మద్, తహశీల్దార్ విద్యాసాగర్, ఎంపిడినో గిరిధర్‌రెడ్డి, జడ్పిటిసి ఉంగరాల శివన్న, వైసిపి మండల కన్వీనర్ గణపతిరెడ్డి, సచివాలయ కన్వీనర్ రమణ, జిల్లా వ్యవసాయ సలహా మండలి సభ్యులు రవికుమార్‌రెడ్డి, వైస్ ఎంపిపిలు పప్పు క్రిష్ణవేణి, రాజారెడ్డి, శోభా, శంకర్, సర్పంచ్‌లు, ఎంపనిటిసిలు, వివిధశాఖల జిల్లా అధికారులు, మండల అధికారులు, సచివాలయ సిబ్బంది, వైసిపి నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

# బడికి బస్సు కష్టాలు

### గంటల తరబడి విద్యార్థుల ఎదురుచూపులు

### ఇప్పటికే సుమారు వంద మంది తూముకుంట గ్రామ విద్యార్థులకు అగచాట్లు





**గాలివీడు, అక్టోబర్ 5(ప్రభాతవార్త):**

మండలంలోని తూముకుంట నుండి గాలివీడులో ఉన్న ప్రభుత్వ పాఠశాలలకు వెళ్లే విద్యార్థులు కష్టాలు వర్ణనాతీతం. పాఠశాలకు విద్యార్థులు రోజూ వచ్చిపోయేందుకు కేవలం ఉదయం పూట మాత్రమే ఆర్టీసీ బస్సు వస్తుండటంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. నిత్యం ఆటోలు, ఇతర ప్రైవేట్ వాహనాలతో పాటు విద్యార్థుల తల్లిదండ్రులు ద్విచక్రవాహనాలపై సాయంత్రం తీసుకెళు_న్నారు. ముఖ్యంగా మదార్‌సాబ్‌వల్లి, మరికుంటపల్లి, తూముకుంట కస్పా నుంచి సుమారు వంద మంది విద్యార్థులకు పైగా గాలవీడు పట్టణంలోని పాఠశాలలకు వస్తున్నారు. సుమారు 6 నెలలుగా విద్యార్థులను తీసుకెళ్లే సాయంత్రం పూట ఆర్టీసీ బస్సును నిలుపుదల చేశారు. అప్పటి నుంచి విద్యార్థులు పాఠశాలలకు ప్రైవేట్ వాహనాలు మాట్లాడుకొని వస్తున్నారు. అన్ని రంగాలు గాడిలో పడినా ఆర్టీసీ వారు మాత్రం మారలేదని స్థానికుల నుండి విమర్శలు వస్తున్నాయి. విద్యార్థులు పాఠశాలకు రావటానికి పెద్ద సమస్యగా మారింది. బస్సు లేకపోవ డంతో పాఠశాల విడిచి పెట్టిన సమయంలో విద్యార్థులకు రోడ్లకు ఇరువైపులా గంటల తరబడి నిరీక్షిస్తున్నారు. ఇప్పటికైనా ఆయా డిపో మేనేజర్లు స్పందించి వెంటనే తూముకుంటకు సాయంత్రం బస్సు సౌకర్యం కల్పించాలని గ్రామస్తులు వేడుకుంటున్నారు. సాయంత్రం పూట మా ఊరికి ఆర్టీసీ బస్సు సౌకర్యం లేక పోవటం వల్ల విద్యార్థులందరూ ప్రైవేట్ ఆటో మాట్లాడుకొని రోజూ వస్తున్నాం. దీనివల్ల కొంత ఇబ్బంది ఏర్పడుతోందని, ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పిస్తే ఎలాంటి భారం ఉండదనీ, బస్సు లేకపోవటంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

### ప్రతి కుటుంబానికి సంతృప్త స్థాయిలో

# సంక్షేమ ఫలాలు : అంజాద్‌బాషా

**కడప అక్టోబర్ 6, ప్రభాతవార్త**

ప్రతి కుటుంబానికి సంక్షేమ ఫలాలు సంతృప్త స్థాయిలో అందుతున్నాయని,ఇది ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి పారదర్శక పాలనకు అద్దం పడుతోందని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి ఎస్.బి. అంజాద్ అన్నారు. శుక్రవారం 'గడప గడపకు మన ప్రభుత్వం'లో భాగంగా...7 వ డివిజన్ కార్పొరేటర్ మల్లీశ్వరి, ఇంచార్జి గంగరాజు ఆధ్వర్యంలో సచివాలయం-1 పరిధి లోని శంకరాపురం దీప నర్సింగ్ హోం నుండి ప్రారంభించి పలు వీధులు, ప్రాంతాలను సందర్శించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి... రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల కోసం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ఏవిధంగా ప్రజలకు చేరుతున్నాయని ఉపముఖ్యమంత్రి అడిగి తెలుసు కున్నారు... స్థానిక కార్పొరేటర్, నాయకులు, అధికారులతో కలిసి.. ఆయా వీధుల్లో నివాసాలన్నింటినీ తిరిగారు. ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను వారికి వివరించి, వార్డులోని అన్ని ఇళ్లకు తిరుగుతూ కుటుం బాలను కలుసుకోవడంతో పాటు, వారు పొందుతున్న లబ్ధి సమాచారంతో కూడిన ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి సంతకం చేసిన బుక్ లెట్‌ను అందజేశారు. ప్రతి కుటుంబం లబ్ది చేకూరిందని ప్రభుత్వ పాలనపై సంతృప్తి వ్యక్తం చేయగా.. పలువురు తమ సమస్యలను అంజాద్ బాషా దృష్టికి తీసుకురాగా.. వెంటనే పరిష్కరించాలని సంబందిత అధికారులకు ఆదేశించారు. రాష్ట్ర ప్రజల సంక్షేమం, అభ్యున్నతే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయంగా ముఖ్యమంత్రి పనిచేస్తున్నారన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా కుల,మత, పార్టీలకతీతంగా అర్హత ఉన్న పేద ప్రజలందరికీ సంక్షేమ పథకా లను అందించిన ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల ద్వారా ఏదో ఒక పథకం ద్వారా ప్రతి గడపకు లబ్ది చేకూరిందని ఆనందం వ్యక్తం చేసిన లబ్దిదారులు ఈ కార్యక్రమంలో ఉపముఖ్యమంత్రి తోపాటు కార్పొరేటర్ మల్లీశ్వరి, ఇంచార్జి గంగరాజు, నగర వైసిపి అధ్యక్షులు నారపురెడ్డి సుబ్బారెడ్డి ఈస్ట్ జోన్ ప్రెసిడెంట్ తోటా కృష్ణ, ఇతర కార్పొరేటర్లు నాగేంద్ర ప్రసాద్,సీనియర్ నాయకులు షఫీ, గోపాలకృష్ణ, మహిళా నాయకులు వెంకట సుబ్బమ్మ, పట్టి రాజేశ్వరి, సుశీలమ్మ, నారాయణమ్మ, ములే సరస్వతి సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అప్పులతోనే వెంకటేశ్వర్లు అఘాయిత్యం

### - వివాహేతర సంబంధమూ కారణమే

### షేర్ మార్కెట్‌తో అప్పుల ఊబిలోకి







**కడప క్రైం, అక్టోబరు 6, ప్రభాతవార్త**

కడప నగరంలో తన భార్యా పిల్లలను చంపి ఆత్మహత్య చేసుకున్న హెడ్ కానిస్టేబుల్ వెంకటేశ్వర్లు ఘటనకు సంబంధించి స్థానికంగా తెలిసిన సమాచారం మేరకు అప్పుల పాలుతోనే తన భార్య పిల్లలను చంపి ఆత్మహత్యకు పాల్పడినట్లు తెలుస్తోంది. వెంకటేశ్వర్లు సౌమ్యుడిగా ఉంటూ నిక్కచ్చిగా విధులు నిర్వహిస్తూ ఎలాంటి ఆరోపణలు లేకుండా మచ్చలేని వ్యక్తిగా పేరు ప్రక్యాతలు గడించాడు. అయితే తనకున్న కొన్ని వ్యక్తిగత అలవాట్ల వల్ల అప్పులు చేసి వాటిని తీర్చలేక అంతర్మథనానికి గురైనట్లు తెలుస్తోంది. కొంత కాలంగా షేర్ మార్కెట్‌లో రూ.లక్షల మేర పెట్టుబడులు పెట్టి నష్టపోయి అప్పులు తీర్చేందుకు శతవిధాలా ప్రయత్నించి తెలిసిన వారి నుంచి అందిన కాడికి అప్పులు తీసుకొని తిరిగి చెల్లించలేక ఈ అఘాయిత్యానికి పాల్పడినట్లు పోలీసుల విచారణలో తేటతెల్ల మైంది. దీంతో పాటు వివాహేతర సంబంధం కూడా కారణమని తెలిసింది. వెంకటేశ్వర్లు తన రెండవ భార్యగా పేర్కొన్న రమాదేవి కూడా తనకు పరిచయం ఉన్న వారి ద్వారా కొంత మేర అప్పులు ఇప్పించినట్లు సమాచారం. అప్పు ఇచ్చిన వారు తిరిగి చెల్లించాలని రమాదేవిని ఒత్తిడి చేయడంతో ఆమె ఆమె కొంత ఒత్తిడి తేవడంతో మానసికంగా కుమిలి పోయినట్లు తెలుస్తోంది. ఓ దశలో హైదరాబాదు లో ఉన్న తన సోదరుడు అప్పు ఇచ్చిన వారికి కొంత మేర చెల్లించినట్లు బంధువుల ద్వారా సమాచారం. ఓ వైపు అప్పుల ఒత్తిడి, మరో వైపు రెండోభార్య ఒత్తిడితోనే ఆత్మహత్య చేసుకున్నట్లు పోలీసులు భావిస్తున్నారు. అయితే తాను చనిపోయి భార్య పిల్లలను చంపకుండా ఉండి ఉంటే వారైనా ప్రశాంతంగా జీవించే వారని పలువురు చర్చించుకోవడం గమనార్హం. కొంతమంది తీర్చలేనంత మొత్తంలో అప్పులు చేసి అవి తీర్చలేక తానొక్కడే మృతి చెందితే తన భార్య, పిల్లలు ఈ లోకంలో జీవించలేరని భావించి కూడా వెంకటేశ్వర్లు ఈ అఘాయిత్యానికి ఒడిగట్టారేమోనని భావిస్తునానరు. పోలీసులు రమాదేవిని అదుపులోకి తీసుకొని లోతైన దర్యాప్తు చేస్తున్నారు. పోలీసుల విచారణలో అసలు విషయం వెలుగు చూస్తుందనే నమ్మకంతో పట్టణ ప్రజలు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు.

## ముగిసిన పోస్టుమార్టం

### - హిందూ స్మశాన వాటికలో అశ్రునయనాల మధ్య అంత్యక్రియలు

**కడప క్రైం, అక్టోబరు 6, ప్రభాతవార్త:**

కడప టుటౌన్ పీఎస్‌లో హెడ్ కానిస్టేబుల్‌గా పని చేస్తూ బుధవారం అర్ధరాత్రి తన భార్య పిల్లలను హత్య చేసి తాను ఆత్మహత్య చేసుకున్న వెంకటేశ్వర్లు కుటుంబానికి సంబంధించిన 4 మృతదేహాలకు శుక్రవారం కడప రిమ్స్ ఆసుపత్రిలో పోస్టుమార్టం నిర్వహించారు. రిమ్స్ ఆసుపత్రిలో మృతదేహాలకు మొదట సిటీ స్కాన్ చేసి బుల్లెట్ గాయాలు ఎంత మేరకు వెళ్లాలయో పరిశీలించి అనంతరం పోస్టుమార్టం నిర్వహించి మృతదేహాలను వారి బంధువులకు అప్పగించారు. స్థానిక రామకృష్ణ హైస్కూలు సమీపంలోని హిందూ స్మశాన వాటికలో మృతుని సోదరీ సోదరులు, అతని బంధువులు హైదరాబాదు నుంచి అంత్యక్రియల్లో పాల్గొన్నారు. చివరి సారిగా తమతో విధులు నిర్వహించి కుటుంబాన్ని చేజేతులా చంపి తాను కూడా ఆత్మహత్య చేసుకున్న వెంకటేశ్వర్లునడు చూసేందుకు టుటౌన్ సీఐ హాసం, ఎస్సైలు జయరాములు, చెంద్రాయుడు, తోటి సిబ్బంది స్మశాన వాటికలో అతనికి ఘనంగా నివాళి అర్పించారు. అంతేకాకుండా వెంకటేశ్వర్లు పెద్ద కుమార్తె కళాశాలలోని సహచర విద్యార్థులు ఆమెకు నివాళి అర్పించారు.

## అభివృద్ధికి, ఆరోగ్యానికి అంతరాయం బాల్య వివాహాలు

కార్యదర్శి నిఖిత

2లో

## మొల్ల హనుమంతరావు సేవలు వెలకట్టలేనివి

2లో

వైవీయూ వైస్‌ఛాన్సలర్ అచార్య చింత సుధాకర్

**పులివెందుల, అక్టోబరు 06, ప్రభాతవార్త**

# కక్ష పూరితంగానే చంద్రబాబు అరెస్టు

### తెదేపా నియోజకవర్గ ఇన్‌ఛార్జి బీటెక్ రవి

తెదేపా అధినేత నారా చంద్రబాబునాయుడు తప్పు చేయడని ప్రజలు నమ్మారు కాబట్టే మన రాష్ట్రంలోనే కాకుండా పక్క రాష్ట్రాలలో కూడా నిరసనలు ఉద్రుతం అవుతున్నాయని తెదేపా నియోజకవర్గ ఇన్‌ఛార్జి బీటెక్ రవి అన్నారు. చంద్రబాబునాయుడు అరెస్టుకు నిరసనగా పులివెందులలో బీటెక్ రవి ఆధ్వర్యంలో శుక్రవారం నియోజకవర్గంలోని అన్ని మండలాల నాయకులు, కార్యకర్తలు దాదాపు 40మంది రిలే నిరాహార దీక్ష చేపట్టారు. శిబిరం వద్ద ఆయన మాట్లాడుతూ తప్పు జరిగితే ప్రధాన ముద్దాయిగా ఉండాల్సిన సీమెన్స్ కంపెనీ పేరును కేసులో ఎందుకు చేర్చలేదన్నారు. అలాగే అప్పటి ఐఏఎస్ అధికారులు అజయ్ కల్లాం, ప్రేమచంద్రారెడ్డిపై కేసులు ఎందుకు నమోదు చేయలేదని ఆయన ప్రశ్నించారు. కేవలం తాను జైల్లో ఉన్నాను.. చంద్రబాబునాయుడును జైల్లో పెట్టాలి అని వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆలోచించి తప్పుడు కేసు నమోదు చేసి అక్రమ అరెస్టు చేశారన్నారు. చంద్రబాబు అరెస్టును ఖండిస్తూ మన రాష్ట్రంలోనే కాకుండా పక్క రాష్ట్రాలలో కూడా స్వచ్ఛందంగా విద్యార్థులు, అభిమానులు, మేథావులు పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపడుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో బీటెక్ రవి సోదరుడు జోగిరెడ్డి, పులివెందుల పట్టణ తెదేపా మాజీ అధ్యక్షుడు వెంకటరామిరెడ్డి, పట్టణ అధ్యక్షుడు కొరియర్ ప్రసాద్‌రెడ్డి, లింగాల మండల కన్వీనరు విశ్వనాథరెడ్డి, తొండూరు మండల అధ్యక్షుడు మోహన్‌రెడ్డి, సింహాద్రిపురం మండల సీనియర్ నాయకులు అజ్జుగుట్టు రఘునాథరెడ్డి, జిల్లా పార్లమెంటరీ కార్యదర్శి బొజ్జా మైసూరా రెడ్డి, మార్కెట్ కమిటి మాజీ చైర్మన్లు తూగుట్ల మధుసూధన్‌రెడ్డి, తూగుట్ల రాఘవ రెడ్డి, రాష్ట్ర మైనార్టి కార్యదర్శి మహబూబ్‌బాషా, కాంబల్లె గంగాధర్‌రెడ్డి, రమణారెడ్డి, ఖాసిం పాల్గొన్నారు.




## పంట సాగు చేసిన ప్రతి రైతు క్రాప్ బుకింగ్ చేయాలి

**రామాపురం, అక్టోబరు 6, ప్రభాతవార్త:**



ఖరీఫ్ సీజన్‌లో పంట సాగు చేసిన ప్రతి రైతుకు చెందిన పొలాల్లో సిబ్బంది క్రాప్ బుకింగ్ చేయాలని అన్నమయ్య జిల్లా ఆర్డీవో రంగస్వామి అన్నారు. మండలంలోని నల్లగుట్టపల్లి, బండపల్లి గ్రామాల్లో సాగు చేసిన వరి పంటలను గురువారం క్రాప్ బుకింగ్‌ను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ఖరీఫ్ సీజన్‌లో 1327 ఎకరాల్లో వరి పంట రైతులు సాగు చేశారన్నారు. అన్ని గ్రామాల్లో ఇప్పటికే ఈ క్రాప్ బుకింగ్ చేయించుకుంటే ప్రభుత్వం నుంచి వచ్చే సంక్షేమం పథకాలు వర్తిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దారు అరవింద కిశోర్, వీఆర్వోలు, విగ్నేష్, అమీర్‌బాషా, గ్రామ సర్వేయర్ మోహన్‌రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

## పేదలకు వరం జగనన్న ఆరోగ్య సురక్ష



వేంపల్లె, అక్టోబరు 06, ప్రభాతవార్త :

రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న జగనన్న ఆరోగ్య సురక్ష పేదలకు వరం అని వైకాపా మండల కన్వీనరు చంద్రఓబుళరెడ్డి అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని ఇడుపులపాయలో ఎంపీడీవో మల్లికార్జునరెడ్డి ఆధ్వర్యంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఎంపీపీ లక్ష్మిగాయత్రి, వైకాపా యువనేత కావలి క్రిష్ణతేజ, సర్పంచి నాగమ్మ, ఉప సర్పంచి కోలా శ్రీరాములు, ఎంపీటీసీ గంగారత్నాలు, వార్డు సభ్యులు హాజరై జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కన్వీనరు మాట్లాడుతూ రాష్ట్ర ప్రజల ఆరోగ్యంపై చిత్తశుద్ధితో సీఎం వైఎస్ జగన్ ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారన్నారు. ప్రజల సంక్షేమం, అభ్యున్నతే ధ్యేయంగా వైకాపా పాలన అందిస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటి తహసీల్దారు శివలక్ష్మి, డాక్టర్ స్వాతిసాయి, సచివాలయ ఉద్యోగులు, వాలంటీర్లు, తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శిగా గాలి హరిప్రసాద్

వేంపల్లె, అక్టోబరు 06, ప్రభాతవార్త :



భారతీయ జనతాపార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శిగా గాలి హరిప్రసాద్‌ను నియమిస్తూ బీజేపీ జిల్లా అధ్యక్షుడు వంగల శశిభూషణ్‌రెడ్డి నియామకపత్రం అందించారు. ఈ సందర్భంగా హరిప్రసాద్ మాట్లాడుతూ నా నియామకానికి కృషి చేసిన బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి, మంత్రి మధుకర్, మాజీ మంత్రి ఆదినారాయణరెడ్డి, సీఎం రమేష్‌లకు ధన్యవాదాలు తెలిపారు. జిల్లాలో ఉన్న ప్రజా సమస్యలపై, ప్రభుత్వ వైఫల్యాలపై ప్రభుత్వంతో పోరాడతానన్నారు. నిరంతరం జాతీయ వాదాన్ని ముందుకు తీసుకువెళ్తూ పార్టీ సంస్థాగత నిర్మాణానికి కృషి చేస్తానని తెలిపారు.

## ముద్దనూరు మండలానికి 1020 క్వింటాళ్లు శనగలు

### మండల వ్యవసాయాధికారి




జమ్మలమడుగు, అక్టోబరు 6, ప్రభాతవార్త

ముద్దనూరు మండలానికి సంబంధించిన రబీ సీజన్‌కు గాను 1020 క్వింటాళ్లు 40 శాతం రాయితీపై కావాల్సిన రైతులు శనివారం నుంచి రిజిస్ట్రేషన్ చేస్తున్నట్లు మండల వ్యవసాయాధికారి మారెడ్డి వెంకట కృష్ణారెడ్డి తెలిపారు. అవసరమైన రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని పొందాలని సూచించారు. ఆయా ఆర్బీకేల్లో అందుబాటులో ఉంచుతామని తెలిపారు. రైతులు విత్తనశుద్ధి చేసుకొని పంటకు తెగుళ్ల ఆశించకుండా కాపాడుకోవాలని కోరారు.

## జగనన్న ఆరోగ్య సురక్షను పేద ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

### - ఎంపీడీవో హైదర్‌వల్లి



రామాపురం, అక్టోబరు 6, ప్రభాతవార్త:

రాష్ట్ర సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన జగనన్న ఆరోగ్య సురక్ష పథకం పేద ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో హైదర్‌వల్లీ అన్నారు. మండలంలోని కుమ్మరపల్లిలో ఆ గ్రామ సర్పంచ్ ముక్కోటి భారతి ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఎం జగన్ పేద ప్రజల కోసం ఎన్నో పథకాలు ప్రవేశపెట్టి మన్ననలు పొందారని ప్రజలు దాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ భారతి, మాజీ మార్కెట్ కమిటీ ఛైర్మన్ బసిరెడ్డి, వైద్యాధికారి విజయ్‌కుమార్, వినయ్‌కుమార్, పంచాయతీ కార్యదర్శులు, వీఆర్వోలు, ప్రజలు, నాయకులు పాల్గొన్నారు.

## ఉక్కు పరిశ్రమను వెంటనే ఏర్పాటు చేయాలి



కడప ఎడ్యుకేషన్, అక్టోబరు 6, ప్రభాతవార్త:

కడప ఉక్కు పరిశ్రమను ఏర్పాటు చేయడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా వైఫల్యం చెందాయని వెంటనే కడప ఉక్కు పరిశ్రమ ఏర్పాటు చేసి నిరుద్యోగులను ఆదుకోవాలని అఖిల భారత యూత్ లీగ్ ప్రధాన కార్యదర్శి ఓబయ్య డిమాండ్ చేశారు. ఉక్కు పరిశ్రమ విషయంలో ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని వాపోయారు. కార్యక్రమంలో ఏఐవైఎల్ నాయకులు పాల్గొన్నారు.

## ఆదర్శ పాఠశాల ఉపాధ్యాయుల సీనియారిటీ జాబితా విడుదల

కడప ఎడ్యుకేషన్, అక్టోబరు 6, ప్రభాతవార్త:

జోన్-4 పరిధిలోని ఆదర్శ పాఠశాలలో పని చేస్తున్న టీజీటీలకు పీజీటీలకు పదోన్నతులు ఇచ్చేందుకు ప్రాథమిక సీనియారిటీ జాబితాను సంబంధిత జిల్లా విద్యాశాఖ విడుదల చేసినట్లు పాఠశాల విద్య కడప ప్రాంతీయ సంయుక్త సంచాలకులు ఎం.వెంకటకృష్ణారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.

## భారీ వృక్షాలను తొలగిస్తున్నా పట్టించుకోని అధికారులు

బ్రహ్మంగారిమఠం అక్టోబర్ 6, ప్రభాతవార్త



మండలం లోని మద్దిరెడ్డి పల్లె, యాదవ్‌నగర్ సమీపంలో గల రా చెరువు వెళ్లే రహదారి వెంబటి ఉన్న భారీ వృక్షాలను బొగ్గుల కోసమని కొందరు నరికి అక్రమ అర్జనే ధ్యేయంగా సొమ్ము చేసుకుంటున్నారు, రెవిన్యూ అధికారులు నిమ్మకు నీరెత్తినట్టు వ్యహరించడంతో వ్యాపారస్తులు ఇష్టానుసారంగా. భారీ వృక్షాలను మిషన్‌లతో తలగించి బొగ్గు లు తయారు చేసుకొని సొమ్ము చేసుకుంటున్నారు, ప్రభుత్వం పచ్చదనం కోసం కోట్లు వెచ్చించి ఓ పక్క చెట్లు నాటుతున్న తుంటే మరోపక్క రహదా రుల పొలాల వెంబటి ఉన్న 25 సంవత్సరాల వయసు గల వృక్షాలను అడ్డంగా తొలగించడం ఎంతవరకు సమంజసమని గ్రామస్తులు ఆవేదన చెందు తున్నా రు. భారీ వృక్షాలు తొలగించిన వారిపైన కేసు నమోదు చేసి వాటిని స్వాధీనం చేసుకోవాలి, అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

## వైయస్ఆర్ జలకళ మోటార్ల పంపిణీ

### ఎమ్మెల్యే రఘురామిరెడ్డి

మైదుకూరు అక్టోబర్ 6, ప్రభాతవార్త



నవరత్నాలలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన వైయస్సార్ జలకల పథకమును శుక్రవారం మైదుకూరులో ఎమ్మెల్యే శెట్టిపల్లె రఘురామిరెడ్డి అర్హు లైన రైతులకు మోటర్లు పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ పథకం కింద నియోజకవర్గంలో బోర్లు వేసుకున్న ప్రతి ఒక్కరికి మోటర్లు పంపిణీ చేయడం జరిగింది. నియోజకవర్గంలో మొత్తం 18 మోటర్లకు రైతులకు ఎమ్మెల్యే డ్వామా ప్రాజెక్టు డైరెక్టర్ చేతుల మీదుగా అర్హత పత్రాలు పంపిణీ చేయడం జరిగింది. కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నియోజకవర్గ సమన్వయకర్త శెట్టిపల్లి నాగిరెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అన్నపురెడ్డి శ్రీమన్నా రాయణ రెడ్డి, ఏవి సుబ్బారెడ్డి, కిరణ్మయి డ్వామా పీడీ శశి భూషణ్ రెడ్డి కార్యకర్తలు రైతులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ మహిళా కళాశాలలో జాతీయ స్థాయి అటానమస్ వెబినార్

కడప అక్టోబర్ 6, ప్రభాతవార్త

ఎస్ కే ఆర్ అండ్ ఎస్ కే ఆర్ ప్రభుత్వ మహిళా కళాశాలలో శుక్ర వారం అటానమస్ కడప జాతీయ స్థాయి వెబినార్ నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వి సలీం బాషా ముందుగా ఈ వెబినార్ గురించి మాట్లాడుతూ ప్రతి ఒక్క సబ్జెక్టు బోధించిన తర్వాత వాటి నుంచి వచ్చే ప్రతి ఫలాలు విద్యార్థికి ఎంత వరకు అవగాహన అయినది మార్పులు ఏ విధంగా సంబంధిత సబ్జెక్ట్ లో చేయాలి అనే మదింపు ప్రస్తుత విద్యావ్యవస్థలో ఎక్కువ ప్రాధాన్యత సంతరించుకుంది. జాతీయస్థాయిలో కార్యక్రమాన్ని నిర్వ హించడం జరిగినదని తెలియజేశారు. ఈ జాతీయస్థాయి వెబ్నార్ ముఖ్య వక్తులుగా డాక్టర్ సోనాల్ కామేహెడ్ ఆఫ్ హోమ్ సైన్స్ డిపార్ట్మెంట్ అదాదేవి గోయంక మహిళా కళాశాల అకోలా మహారాష్ట్ర నుంచి నాక్ సెవెంత్ క్రైటీ రియా బెస్ట్ ప్రాక్టీసెస్ అంశం పై చక్కటి సోదాహరణలతో కూడిన విస్తృతమైన సమాచారాన్ని అందించారు. వెబినార్‌లో రెండో అంశమైనా సిగ్నిఫికెన్స్ అఫ్ పిఓసిఓ మ్యాపింగ్ గురించి ప్రొఫెసర్ డాక్టర్ లీలా మోహన్ రావు మాట్లాడుతూ పిఓ ఏ విధంగా గణించాలో ఉదాహరణలతో విసదీకరించారు. కార్యక్రమానికి కర్ణాటక మహారాష్ట్ర తమిళనాడు తెలంగాణ రాష్ట్రాల నుంచి అధ్యాపకులు పాల్గొన్నారు. కార్యక్రమాన్ని కళాశాల ఐక్య సి కోఆర్డినేటర్ డాక్టర్ సివి కృష్ణవేణి టెక్నికల్ కోఆర్డినేటర్ డాక్టర్ కె. శాలిని కళాశాల సిబ్బంది నిర్వహించారు. 100కు పైగా అధ్యాపకులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## ప్రభుత్వ పురుషుల కళాశాలలో సర్టిఫికెట్ కోర్సులు ప్రారంభం

వైవీయూ అక్టోబర్ 6, ప్రభాతవార్త



ప్రభుత్వ పురుషుల కళాశాలలోని జంతు శాస్త్ర శాఖ వారు 2023 24 అకాడమిక్ ఇయర్ కు సర్టిఫికెట్ కోర్సులను ప్రారంభిస్తున్నట్లు తెలియజేశారు. సర్టిఫికెట్ కోర్స్ ప్రారంభంలో ప్రధాన చార్యులు డాక్టర్ జి రవీంద్రనాథ్ మాట్లాడుతూ సర్టిఫికెట్లు కోర్సుల ద్వారా విద్యార్థుల్లోని నైపుణ్యాలను వెలికి తీయడమే కాకుండా శాస్త్ర సాంకేతిక పట్ల అవగాహనను కలగ చేయడానికి ఎంతగానో ఉపయోగపడతాయని తెలియజేశారు. జంతు శాస్త్ర విభాగాధిపతి డాక్టర్ పి.రవిశేకర్ మాట్లాడుతూ విద్యార్థుల ఆర్థిక స్వావలంబనకు ఈ సర్టిఫికెట్ కోర్సులు ఎంతగానో ఉపయోగపడతా యని తెలియజేశారు. అలాగే సర్టిఫికెట్ కోర్స్ ఇన్ టూల్స్ అండ్ టెక్నిక్స్ ఇన్ బయాలజీ కోర్స్ కు డాక్టర్ వై సావిత్రి కోఆర్డినేటర్ గా వ్యవహరిస్తారని, బి కీపింగ్ కోర్స్‌కి డాక్టర్ డివి నాగేంద్ర కుమార్ కోఆర్డినేటర్‌గా వ్యవహరిస్తారని తెలియజేశారు. సర్టిఫికెట్ కోర్సులను పూర్తి చేసుకోవటం ద్వారా విద్యార్థుల్లో స్వయం ఉపాధి అవకాశాలను పెంపొందింప చేయటమే కాకుండా వృత్తిలో నైపుణ్యతను వృద్ధి చేసుకోవటానికి ఇటువంటి కోర్స్ తోడ్పడతాయని కోఆర్డినేటర్ డాక్టర్ వై సావిత్రి తెలియజేశారు. అర్హత కలిగిన విద్యార్థులు ఈ సర్టిఫికెట్ కోర్సులో వారి పేరును నమోదు చేసుకోవలసినదిగా తెలియజేశారు.

## బిజెపి జిల్లా ఉపాధ్యక్షులుగా లక్ష్మీదేవి నియామకం

ఖాజీపేట అక్టోబర్ 6, ప్రభాతవార్త



భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు కడప జిల్లా బిజెపి నూతన కార్యవర్గాన్ని గురువారం ఎన్నుకున్నారు. ఈ మేరకు కడప జిల్లా ఉపాధ్యక్షురాలుగా ఖాజీపేట మండలానికి చెందిన పి. లక్ష్మీదేవిని నియమించారు. ఈ మేరకు శుక్రవారం జిల్లా ఉపాధ్యక్షురాలుగా ఆమె బాధ్యతలు తీసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అందరి సహకారంతో పార్టీ బలోపేతానికి కృషి చేస్తామన్నారు. ఈ పదవి రావడానికి కృషిచేసిన రాష్ట్ర బిజెపి అధ్యక్షురాలు పురందేశ్వరి, కడప జిల్లా బిజెపి అధ్యక్షులు శశిభూషణ్ రెడ్డి, రాజ్యసభ సభ్యుడు సీఎం రమేష్ మాజీ మంత్రి ఆదినారాయణ రెడ్డి,మాజీ జిల్లా అధ్యక్షులు శ్రీనాథ్ రెడ్డి, ఎల్లారెడ్డి, కడప జిల్లా ఇన్చార్జి వెంకటేశ్వరరావు లకు ఆమె ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## మెరుగైన సేవలు అందించడమే ఏపీజీబీ లక్ష్యం

పులివెందుల, అక్టోబరు 06, ప్రభాతవార్త :



ఖాతాదారులకు మెరుగైన సేవలు అందించడమే ఏపీజీబీ లక్ష్యమని ఆ బ్యాంకు సీనియర్ మేనేజరు రాజేష్ అన్నారు. వేముల మండలం పెద్దజూటూరు పంచాయతీ పరిధిలోని ఎద్దులయేని గ్రామంలో శుక్రవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ తమ బ్యాంకు ద్వారా అన్ని సేవలు పొందవచ్చన్నారు. డిపాజిట్ల సేకరణలో తమ బ్యాంకు ముందంజలో ఉందన్నారు. ఇతర బ్యాంకుల కంటే అధిక వడ్డీ చెల్లిస్తున్నది ఏపీజీబీ ఒక్కటే అన్నారు. బ్యాంకు నుండి తీసుకున్న రుణాలను సక్రమంగా చెల్లించాలని కోరారు. కార్యక్రమంలో ఎద్దులయేని గ్రామస్థులు, ప్రజలు, డ్వాక్రా మహిళలు, బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు.

## జగనన్న ఆరోగ్య సురక్ష ప్రజా ఆరోగ్యానికి రక్ష

### ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్‌రెడ్డి

ప్రొద్దుటూరు అక్టోబర్ 6, ప్రభాతవార్త



ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి రాష్ట్ర ప్రజల ఆరోగ్య సంరక్షణకై వినూత్నంగా ప్రవేశపెట్టిన జగనన్న ఆరోగ్య సురక్ష ప్రజా ఆరోగ్యానికిరక్ష అని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం ప్రొద్దుటూరు పట్టణ పరిధిలోని దేవాంగ పేట లోని పట్టణ ఆరోగ్యం కేంద్రంలో ఏర్పాటు చేసిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ఆయన పరిశీలించారు. కార్యక్రమానికి హాజరైన పలు రకాల వ్యాధుల చికిత్స వైద్య నిపుణులతో కలిసి ప్రజలు ఈ కార్యక్రమాన్ని ఏ విధంగా ఉపయోగించుకుంటున్నారని ఎలాంటి వ్యాధులకు చికిత్స చేస్తున్నారని వాటికి సంబంధించిన మందుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ సీఎం జగన్ ప్రవేశపెట్టిన ఈ కార్య క్రమం ప్రజల ఆరోగ్య సంరక్షణకు ఎంతో మేలు జరుగుతుందని పేర్కొ న్నారు. కార్యక్రమంలో జనరల్ ఫిజీషియన్‌తో పాటు గైనకాలజిస్ట్ ఐ స్పెషలిస్ట్ ఆప్తమాలజీ ఆర్థోపెడిక్ లాంటి వైద్య నిపుణులు కూడా పాల్గొంటున్నారన్నారు. గర్భిణి స్త్రీలు బిడ్డను కనేంతవరకు ఎదురవుతున్న పలు రకాల ఆరోగ్య సమస్యలను పరిష్కరించుకోవడానికి మంచి అవకాశం ఉందన్నారు. రోగ నిర్ధారణ అనంతరం చికిత్సకు అవసరమైతే కార్పొరేట్ ఆసుపత్రులలో శస్త్ర చికిత్సలకు అయ్యే ఖర్చులు ప్రభుత్వమే భరిస్తుందని తెలిపారు గతంలో దేశ చరిత్రలో ప్రజా ఆరోగ్యాన్ని సంరక్షించే కార్యక్రమాలు ఏ ముఖ్యమంత్రి చేపట్టలేదని అది సీఎం జగన్‌కే సాధ్యమైందని కొనియాడారు. గతంలో ఐదు సంవత్సరాలకు ఒకసారి ప్రజలకు ప్రజాప్రతినిధులకు కలుసుకునే అవకాశం ఉండేది అన్నారు కానీ సీఎం జగన్ ప్రభుత్వంలో నిత్యం ప్రజా సంక్షేమ పథకా లతో ప్రతినిధులు ప్రజలతో మమేకమయ్యే పరిస్థితులు చూస్తున్నామన్నారు. ప్రభుత్వ పాలన వల్ల ప్రజల కళ్ళల్లో వెలుగులు నింపాలి తప్ప కన్నీళ్లు కాదన్నారు జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో మహిళలు పెద్ద ఎత్తున పాల్గొనడం సంతోష కరమన్నారు. ఇలాంటిప్రజా సంక్షేమ పాలన చేసిన ఘనత సీఎం జగన్ కే దక్కుతుందన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్పర్సన్ భీమునిపల్లి లక్ష్మీదేవి నాగరాజు మున్సిపల్ కమిషనర్ పివి రమణయ్య కౌన్సిలర్లు పిట్టా బాలాజీ అనిల్ కుమార్ కో ఆప్షన్ సభ్యులు మల్లికార్జున యాదవ్ వైసీపీ రాష్ట్ర అదనపు కార్యదర్శి పోరెడ్డి నరసింహారెడ్డి రాయలసీమ పోలీస్ కంప్లైంట్ అథారిటీ సభ్యులు కాకర్ల నాగశేషారెడ్డి వైసిపి నాయకులు డీలర్ ఆంజనేయులు సచివాలయ సిబ్బంది వాలంటీర్లు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఎర్రగుంట్ల బైపాస్ రోడ్డు అభివృద్ధి

ప్రొద్దుటూరు అక్టోబర్ 6, ప్రభాతవార్త



ప్రొద్దుటూరు పట్టణం మైదుకూరు రోడ్డులోని రిలయన్స్ పెట్రోల్ బంక్ (హనుమాన్ జంక్షన్) నుండి వాసవి సర్కిల్ వరకు బైపాస్ రోడ్డును ప్రజల కోరిక మేరకు విస్తరణ అభివృద్ధి పనులు చేస్తామని ఎమ్మెల్యే రాచమల్లు శివ ప్రసాద్ రెడ్డి తెలిపారు. గురువారం సంబంధిత ఆర్ అండ్ బి ఇంజనీర్లు మున్సిపల్ కమిషనర్ కొత్తపల్లి పంచాయతీ సెక్రెటరీలతో కలిసి గురువారం రోడ్డును పరిశీలించారు. ఈ సందర్భంగా రోడ్డుకు ఇరు వైపులా 15 అడుగుల మేర విస్తరణ పనులు చేపట్టేందుకు ఎంత మేరకు నిధులు అవసరమని అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ ఇంజనీరింగ్ అధికారులు అంచనా మేరకు దాదాపు రెండు కిలోమీటర్లకు సుమారు 5 కోట్ల రూపాయలు నిధులు అవసరమవుతాయని తెలిపారన్నారు. ఈ రెండు కిలోమీటర్లలో కొంత భాగం మున్సిపల్ పరిధిలోను మరికొంత భాగం పంచాయతీ పరిధిలోను రోడ్డు విస్తరణ పనులు చేపట్టాల్సి ఉందన్నారు రోడ్డు విస్తరణలో భాగంగా ఎలక్ట్రికల్ స్తంభాలు ట్రాన్స్ ఫారంలు పక్కకు జరపడానికి మరో కోటి రూపాయలు అవసరమని ఎలక్ట్రికల్ ఈఈ శ్రీనివాస్ రెడ్డి తెలిపారన్నారు. కడప ఎంపీ అవినాష్ రెడ్డిని కలిసి రోడ్డు విస్తరణ పనులకు నిధులు సమకూర్చే బాధ్యత తనదే నన్నారు. ఇవి కాకుండా మరిన్ని నిధులు అవసరమైతే తానే తన సొంత నిధులు వెచ్చించి రోడ్డు పనులు పూర్తి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ పీవీ రమణయ్య రోడ్లు భవనాల శాఖ ఈఈ నరసింహారెడ్డి డిఈ లక్ష్మీనరసింహులు ఏఈ అభిలాష్ రెడ్డి కొత్తపల్లి పంచాయతీ సెక్రెటరీ గురుమోహన్ వైసీపీ రాష్ట్ర అదనపు కార్యదర్శి పోరెడ్డి నరసింహారెడ్డి రాయలసీమ పోలీసు కంప్లైంట్ అథారిటీ సభ్యులు కాకర్ల నాగశేషారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అగస్త్యేశ్వరాలయంలో మృత్యుంజయ హోమం

ప్రొద్దుటూరు అర్బన్, అక్టోబర్ 6, ప్రభాతవార్త



పట్టణ నడిబొడ్డున వెలసిన రాజరాజేశ్వరీ దేవి సమేత శ్రీ అగస్త్యేశ్వరా లయంలో శుక్రవారం మృత్యుంజయ హోమం నిర్వహించారు. ప్రాతఃకాలం నుండే అగస్త్యేశ్వర స్వామికి, రాజరాజేశ్వరీ దేవి అమ్మవారికి విశేష పుష్పాలం కరణ, పూజలు, అభిషేకాలు, స్వామి వారికి రుద్రాభిషేకం, అమ్మవారికి కుంకుమార్చన నిర్వహించారు. అనంతరం లోక కళ్యాణార్థం గణపతి, నవగ్రహ, రుద్ర, మృత్యుంజయ హోమం నిర్వహించి పూర్ణాహుతి సమర్పిం చారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ కొత్తమిద్దె రఘు రామిరెడ్డి, ఈఓ శంకర్ బాలాజీ, ఆలయ కమిటీ సభ్యులు, వేద పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

## వ్యాధులకు భరోసా జగనన్న ఆరోగ్య సురక్ష

బ్రహ్మంగారిమఠం అక్టోబర్ 6, ప్రభాతవార్త



మండల ప్రత్యేక అధికారి నరసింహారెడ్డి గ్రామీణ ప్రాంత నిరుపేద ప్రజలు ఎదుర్కొంటున్న వ్యాధులకు జగనన్న ఆరోగ్య సురక్ష ఓ భరోసా లాంటిదని మండల ప్రత్యేక అధికారి నరసింహారెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని ముడుమాల పంచాయతీ సచివాలయం నందు ఎంపీటీసీ భర్త శీలం రామగురువిరెడ్డి, సర్పంచ్ భర్త శీలం పెద్దిరెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్య క్రమంలో వారు మాట్లాడుతూ పేద, బడుగు బలహీన వర్గాల కొరకు వారి గ్రామ సమీపంలో ఏర్పాటుచేసిన ఈ మహత్తర కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకొని వైద్య శిబిరానికి వచ్చే ప్రత్యేక వైద్యాధికారుల సమక్షంలో వైద్య సేవలు పొందడంతో పాటు మెరు గైన వైద్యం కొరకు సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రు లకు రెఫర్ చేయ నున్నట్లు వారు తెలిపారు. కార్యక్రమంలో ఈఓ పిఆర్డి జాన్ కెనడి, వైసిపి నాయకులు కె. నరసింహులు పంచాయతీ కార్యదర్శి సుధీర్, ప్రభుత్వ వైద్యాధి కారులు అంగన్వాడి సూపర్వైజర్లు ఏఎన్ఎంలు ఆశా కార్యకర్తలు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## మొల్ల హనుమంతరావు సేవలు వెలకట్ట లేనివి

### వైవీయూ వైస్ ఛాన్సలర్ ఆచార్య చింతా సుధాకర్

బద్వేల్ అక్టోబర్ 6, ప్రభాతవార్త

ప్రముఖ సాహితీవేత్త విద్వాన్ డాక్టర్ గానుగపెంట మొల్ల హను మంతరావు తెలుగు సాహిత్య ప్రపంచంలో పేరు గాంచడం జిల్లాకే గర్వకారణమని యోగివేమన విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సర్ ఆచార్య చింతా సుధాకర్ ప్రశంసించారు. సిపి బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రం సందర్శించిన ఆయన శుక్రవారం హనుమంతరావును ఘనంగా సత్కరించారు. విసీ మాట్లాడుతూ రెండు దశాబ్దాలుగా మహా కవయిత్రి మొల్ల మాంబ సాహిత్య సేవలో భాగంగా ఆమె విగ్రహాలను ప్రతిష్ఠించడం, సాహితీ పీఠం, హరిత విశ్రాంత భవనం, తపాలా బిళ్ళ, ప్రత్యేక కవరు, లఘు చిత్ర నిర్మాణం, పుస్తక రచన, పాఠ్యాంశాలలో ప్రవేశపెట్టించడం, మొల్ల రామాయణ పద్యంతో కడప నగరంలో ఆమె స్మారక పలక స్థూపములను ఏర్పాటు చేశారన్నారు. అలు పెరుగని అవిశ్రాంత పోరాటం ఒంటరిగా చేస్తున్న భారత రాష్ట్రపతి అవార్డు గ్రహీత విద్వాన్ డాక్టర్ గానుగపెంట హనుమంతరావు సేవలు అందరికీ మార్గదర్శకమని కొనియాడారు.

## అభివృద్ధికి, ఆరోగ్యానికి అంతరాయం బాల్య వివాహాలు

### కార్యదర్శి నిఖిత

గోపవరం,అక్టోబర్ 6 ప్రభాతవార్త;



అభివృద్ధికి ఆరోగ్యానికి తీవ్ర అంతరాయాలు బాల్య వివాహాలు అని కార్యదర్శి నిఖిత అన్నారు. రాచాయిపేట గ్రామ సచివాలయంలో బాల్య వివాహాల నిర్మూల కోసం గురువారం ప్రత్యేక కమిటీని ఏర్పాటుచేసారు. ఈ సందర్భంగా ఆమె విలేఖరులతో మాట్లాడుతూ గతంలో నిర్వహించే బాల్య వివాహాలవల్ల ఆ కుంబాలు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొనేవన్నారు. ఆర్ధికంగా, మానసికంగా,ఎన్నో కుటుంబాలు రకరకాలైన ఇబ్బందుల పాలైయ్యేవారన్నారు.ప్రస్తుతం బాల్య వివాహాల నిర్మూళన కోసం ఎన్నో చట్టాలను ఏర్పాటు చేసారు. ఆ గ్రామ ఎంపిటిసి భాగ్యమ్మ మాట్లాడుతూ బాలికల ఆదార్ కార్డులో 18 సంవత్సరాల వయస్సు నిండిన తరువాతనే వారికి వివాహం చేయాలన్నారు. వివాహ విషయాలలో నిబంధనలను అతిక్రమిస్తే కఠిన చర్యలు చేపట్టే విధంగా చట్టాలు వచ్చాయన్నారు. బాల్య వివాహల నిర్మూళన విషయంపై గ్రామస్తులతో చర్చించడం జరిగింది. కార్యక్రమంలో మహిళా పోలీసు నాగేంద్ర మణి, హెచ్ఎం శ్రీనివాసులు, సుబ్బరాయుడు,అగన్‌వాడీ బారతి, ఆనిమేటర్ జయకుమారి, పాల్గొంన్నారు.

## రైతు భరోసా కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ

గోపవరం,అక్టోబర్ 6 ప్రభాతవార్త;



మండలంలోని చిన్న గోప వరం శివార్లలో ఉన్న రైతు బరోసా కేంద్రాన్ని ఎంఎస్ఓ డాక్టర్ మర్రిపాటి నాగరాజ శుక్రవారం ఆకశ్మికంగా తనికీ చేసారు. అనంతరం ఆయన విలేఖరులతో మాట్లాడుతూ కార్యక్రమంలో బాగంగా వ్యవసాయ సలహా మండలి సమావేశాన్ని నిర్వహించా మన్నారు. పంట సాగు, చిరుదాన్యాల సాగు,ఉపాది హామీ పథకంలో పండ్ల సాగు, డ్రిప్, స్పింకర్లు, పంటకోత ప్రయోగాలు. రబీ పైర్ల సాగు ప్రణాళిక, రైతు లకు ఎరువుల అందు బాటు, వాలెంటర్లతో జగనన్న గృహాల నిర్మాణ పురోగతి, జగనన్న ఆరోగ్య సురక్ష, వ్యక్తిగత మరుగుదోడ్లు, సోక్ పిట్స్ నిర్మాణాలతో పాటు ప్రకృతి వ్యవసాయ పద్దతులాంటి అంశాలను చర్చించామన్నారు. కార్యక్రమంలో కార్యదర్శి విజయకుమార్, వ్యవసాయ సహాయ సంచాలకులు విజయ్‌కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

## అవినీతికి పాల్పడుతోన్న పంచాయతీ సెక్రటరీ

### సర్పంచ్ కొనిరెడ్డి శివచంద్రారెడ్డి

ప్రొద్దుటూరు అర్బన్ అక్టోబర్ 6, ప్రభాతవార్త



కొత్తపల్లె పంచాయతీ విషయంలో ఎమ్మెల్యే తీరు బాధాకరని, పంచాయతీ సెక్రటరీ అవినీతికి పాల్పడుతున్నాడని ఎమ్మెల్యే విషయం అధిష్టానానికి, సెక్రటరీ విషయం కలెక్టర్‌కు ఫిర్యాదు చేసినట్టు కొత్తపల్లి సర్పంచ్ శివచంద్రా రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 20 వార్డుల్లో 17 వార్డుల్లో తానే గెలిచానన్నారు. అజెండాలో తన సంతకం లేకుండా నెంబర్లకు పంపిస్తున్నారని అన్నారు. ఎమ్మెల్యే అన్ని పంచాయతీలు ఇలాగే వ్యవహరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆరు నెలల నుండి ఎం బుక్ ఇవ్వకుండా వేదిస్తున్నారని చెప్పారు. ప్రకాష్ నగర్‌లో అన్ని రోడ్డు కాలువలు పగలగొట్టారన్నారని, వైఎస్ కుటుంబాన్ని అడ్డు పెట్టుకొని ఇష్ట రాజ్యంగా వ్యవహరిస్తున్నారన్నారు. తన వద్ద డబ్బు ఉంటే 30 మంది కౌన్సిలర్ తన వైపు తిప్పు కుంటానన్నారు. పంచాయతీలో అక్రమ చేసినారని ఆరోపిస్తు న్నారన్నారు. ఆమరణ దీక్ష ఎంపీ అవినాష్ రెడ్డి ఈ విషయాన్ని ఇతరులు పరిష్కరిస్తామని తెలిపారు. అన్నారు నిర్దోషిత్వాన నిరూపించు కుంటానన్నారు సర్పంచ్ పౌర సర్పంచ్లకు ఇవ్వాలన్నారు. కలెక్టరు హోరాన్ని పరిశీలించాలన్నారు. ఎంపీ అవినాష్ రెడ్డి ఈ విషయాన్ని పరిష్కరిస్తారని తెలిపారు. సెక్రెటరీపై కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తున్నట్టు తెలిపారు.

## ఫుడ్ నియమ నిబంధనల శిక్షణలో పాల్గొనండి

### అసిస్టెంట్ ఫుడ్ కంట్రోలర్ హరిత

ప్రొద్దుటూరు అక్టోబర్ 6, ప్రభాతవార్త



ప్రతి ఒక్కరూ ఫుడ్ నియమ నిబంధనలు తెలుసుకొని శిక్షణలో పాల్గొనాలని ఫుడ్ కంట్రోలర్ హరిత తెలిపారు. శుక్రవారం ఫుడ్ సేఫ్టీ ట్రైనింగ్ కంప్లీట్ సూపర్వైజర్ సర్టిఫికెట్స్ లను ఫుడ్ సేఫ్టీ ట్రైనింగ్ అండ్ స్టాండర్డ్ అథారిటీ ఆఫ్ ఇండియా రాష్ట్ర ఎండి ప్రసాద్, రాయలసీమ ఇన్చార్జి జయ కుమార్ ఆదేశాల మేరకు వైఎస్ఆర్ కడప కోఆర్డినేటర్ ప్రేమ్, ప్రొద్దుటూరు ఫీల్డ్ ఎగ్జిక్యూటివ్ వేణు లు ఎర్రగుంట్ల ఫుడ్ నియమ నిబంధనలు ట్రైనీలకు సర్టిఫికెట్స్ అందించారు. గత నెలలో అసిస్టెంట్ ఫుడ్ కంట్రోలర్ హరిత ఆధ్వర్యంలో ఎర్రగుంట్లలో ఫుడ్ సేఫ్టీ ట్రైనింగ్ నిర్వహించారన్నారు. అనంతరం వారికి ఫుడ్ సేఫ్టీ ఫస్టాక్ సర్టిఫికెట్స్ రావడంతోఏపీ ఎండి ప్రసాద్, రాయలసీమ ఇన్చార్జి జయకుమార్ వారి ఆధ్వర్యంలో వైఎస్ఆర్ కడప జిల్లా కోఆర్డి నేటర్ ప్రేమ్‌కుమార్, ప్రొద్దుటూరు ఫీల్డ్ ఎగ్జిక్యూటివ్ వేణుఅందజేశారు.

## ఈనెల 9న ద్విచక్ర వాహనాల వేలం

పెద్దమండ్యం అక్టోబర్ 6 ప్రభాతవార్త



పెద్దమండ్యం పోలీస్ స్టేషన్‌లో ఉన్న నాలుగు ద్విచక్ర వాహనాలను సోమవారం 9వ తేదీన వేలంపాట నిర్వహిస్తున్నట్లు ఎస్ఐ రామాంజనేయుడు ఒక ప్రకటనలో తెలిపారు. వేలంపాటలో ద్విచక్ర వాహనాలను పాడుకోవాలని ఆసక్తి ఉన్నవారు సోమవారం ఉదయం 10గంటలకు స్థానిక పోలీస్‌స్టేషన్‌లో వేలం పాటలో పాల్గొని పాడుకోవాలన్నారు.

## 24వ రోజు టిడిపి నిరాహార దీక్షకు సిపిఐ మద్దతు



మైదుకూరు అక్టోబర్ 6, ప్రభాతవార్త

టిడిపి జాతీయ అధ్యక్షులు,మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్ట్‌కు నిరసనగా మైదుకూరు టీడీపీ ఇంచార్జి పుట్టా సుధాకర్ యాదవ్ ఆదేశాల మేరకు రిలే నిరాహార దీక్ష చేపట్టారు. ఈ దీక్ష శుక్రవారం నాటికీ 24వ రోజుకు చేరుకుంది. సిపిఐ నాయకులు శ్రీరాములు,పిరయ్య తెదేపా నాయకులు మహేంద్ర, నూర్, రఫీ, కటారి రాజు, వెంకట్ రెడ్డి, ప్రసాద్, కిరణ్, గంగాధర్ పాల్గొన్నారు.

## వైభవంగా అంకాళమ్మకు విశేష పూజలు



కలికిరి, అక్టోబరు 6, ప్రభాతవార్త:

కలికిరి-కలకడ రోడ్డు మార్గంలో వెలసిన శ్రీ అంకాళమ్మ అమ్మవారికి శుక్రవారం ఆలయ నిర్వాహకులు విశేష పూజలు నిర్వహించారు. శుక్రవారం సందర్భంగా ప్రత్యేకంగా అలంకరణ చేశారు. అధిక సంఖ్యలో భక్తులు అమ్మవారికి పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు. ఆలయ నిర్వాహకులు మణి, రామకృష్ణ, విశ్వనాథ్, దామోదర్‌రెడ్డిలు అమ్మవారికి పూజలు నిర్వహించి అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. దీంతో కార్యక్రమం విజయవంతమైంది.

## ప్రజల సమస్యలు పరిష్కరించేందుకు గడప గడపకు మన ప్రభుత్వం

– ఎమ్మెల్యే చింతల



కలికిరి, అక్టోబరు 6, ప్రభాతవార్త:

ప్రజల సమస్యలు తెలుసుకొని వాటిని పరిష్కరించేందుకు గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు పీలేరు నియోజకవర్గం ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి అన్నారు. శుక్రవారం కలికిరి ఇందిరమ్మ కాలనీలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ననిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గడప గడపకు వెళ్లి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల కరపత్రాలను అందజేశారు. కాలనీలో మంచినీటి సమస్య ఎక్కువగా ఉందని అలాగే డ్రైనేజీ కాలువలు నిర్మించాలని ఎమ్మెల్యే దృష్టికి తెచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ నూర్జహాన్, జడ్పీటీసీ పద్మజా లోకవర్ధన్, కలికిరి మండలం వైసీపీ కన్వీనర్ చింతల రమేష్‌కుమార్‌రెడ్డి, జిల్లా వైసీపీ ఎస్సీ సెల్ కార్యదర్శి వి.హరి, కలికిరి పంచాయతీ వార్డు మెంబర్ ఖాదర్ బాషా, వైసీపీ మైనార్టీ యువ నేత ఎస్.హనీఫ్, ఎంపీడీవో గంగయ్య, తహసీల్దార్ భాగ్యలత, ఏపీవో సుగుణ, వ్యవసాయాధికారిణి మమతారెడ్డి, సచివాలయ కార్యదర్శులు విజయేంద్ర, శివ, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

## మదనపల్లెలో కొనసాగుతున్న టిడిపి దీక్షలు

23వ రోజుకు చేరిన మేముసైతం దీక్ష



మదనపల్లె, అక్టోబర్ 6 ప్రభాతవార్త :

మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అరెస్టుకు నిరసిస్తూ బాబుతో మేముసైతం రిలేనిరాహారదీక్షలు కొనసాగుతున్నాయి. శుక్రవారం నాటికి 23వ రోజు రిలేనిరాహారదీక్ష చేరింది. అన్నమయ్య సర్కిల్‌లో చేపడుతున్న రిలేనిరాహారదీక్షల్లో మాజీ ఎమ్మెల్యే తనయులు యశ్వీరాజ్, మాజీ మున్సిపల్ వైస్‌ఛైర్మెన్ భవానిప్రసాద్‌లు మాట్లాడుతూ రాజకీయంగా చంద్రబాబునాయుడును ఎదుర్కోలేకనే కక్షసాధింపుతో అక్రమ అరెస్టు చేసి రిమాండ్‌కు పంపడం జరిగిందన్నారు. కక్షసాధింపులకు ప్రభుత్వం ఇకనైనా స్వస్థి పలకాలన్నారు. స్కిల్ డెవలప్‌మెంటులో అవినీతి జరిగిందనేది వైసిపి అసత్య ప్రచారం చేస్తోందన్నారు. ప్రజావ్యతిరేక విధానాలకు పాల్పడుతున్న ప్రభుత్వానికి త్వరలోనే ప్రజలు బుద్ది చెబుతారన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు నీలకంత, మోడెం సిద్దప్ప, రామక్రిష్ణ, ఎర్రబల్లి వెంకటరమణారెడ్డి, ఎస్ఎం.రఫి, మేకల రెడ్డిశేఖర్, నియోజకవర్గ నాయకులు పాల్గొన్నారు.

## ప్రజారోగ్యాల పరిరక్షణ కోసం జగనన్న సురక్ష



రామసముద్రం, అక్టోబర్ 6 ప్రభాతవార్త :

జగనన్న సురక్షపేరుతో పేదలకు వైద్యం అందించాలన్న లక్ష్యంతో ప్రజారోగ్యాల పరిరక్షణ కోసం జగనన్న సురక్ష ఓ అవకాశమని ఎంపిపి కుసుమకుమారి అన్నారు. శుక్రవారం మండల కన్వీనర్ భాస్కర్‌రెడ్డి, ఎంపిడిఓ నారాయణస్వామి, డిటి శ్రీనివాసరావులు మాట్లాడుతూ పేదవాడికి కార్పోరేట్ వైద్యం కలగానే ఉండేదని నేడు ప్రజల చెంతకే ఆ స్థాయి వైద్యాన్ని తీసుకువచ్చిన ఘనత ముఖ్యమంత్రి జగనన్నకే దక్కుతుందన్నారు. మినికి సచివాలయంలో నిర్వహించిన ఈ సురక్ష కార్యక్రమాన్ని సర్పంచ్ జమున సుబ్బారెడ్డిలు ప్రారంభించారు. ఈసందర్భంగా వైద్యసేవలు పొందేందుకు వచ్చిన స్థానికులతో మాట్లాడారు. గ్రామాల్లో ఇంటింటా సర్వే నిర్వహించి ప్రజల ఆరోగ్య విశేషాలను తెలుసుకొని అవసరమైన మేరకు వైద్యసేవలను అందించేందుకు ఆరోగ్య సురక్ష శిబిరాన్ని ఏర్పాటు చేశామని వైద్యనిపునులు సేవలను పొందాలని ఆమె సూచించారు. కార్యక్రమంలో గెవెన్న రాధరెడ్డి, సుబాష్, చంద్ర, ద్వారకనాథ్‌రెడ్డి, చెంగారెడ్డి, రెడ్డప్పరెడ్డి, డాక్టర్ లీల, పోలీస్ సిబ్బంది, ఏఎన్ఎంలు సచివాలయకన్వీనర్లు ఆశావర్కర్లు పాల్గొన్నారు.

## సంస్కతి సాంప్రదాయాలను కాపాడుకుందాం



వాల్మీకిపురం, అక్టోబరు 06 ప్రభాతవార్తః

సంస్కతి సాంప్రదాయాలను కాపాడుకుందాం అని విశ్వహిందూ పరిషత్ జిల్లా కార్యదర్శి చింతపర్తి మహేష్ అన్నారు. శుక్రవారం పట్టణంలోని విశ్వహిందూ పరిషత్తు బజరంగ్ దళ్ల ఆధ్వర్యంలో శౌర్య జాగరణ యాత్ర ర్యాలీతో పాటు కళాజాత నిర్వహించారు. ఈసందర్భంగా ప్రజలను ఉద్దేశించి మహేష్ మాట్లాడుతూ గడప లోపల మన కులం ఉండాలని, గడపదాటితే మనదంతా హిందూ కులం అన్నారు. మనం దేవాలయాలను రక్షించుకోవాలని మన సంస్కృతిని కాపాడుకుందాం అన్నారు. దేశ ధర్మ రక్షణే భజరంగ్ దల్ ధ్యేయమని గోరక్షణ, గోపోషణ మనందరి బాధ్యత అన్నారు. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ జిల్లా అధ్యక్షులు రామమోహన్, జిల్లా సేవా ప్రముఖ్ సత్యనారాయణ, సభ్యులు చంద్రన్న, వెంకటరమణ, సుధాకర్, వాని, రమణయ్య, లక్ష్మీదేవి, రామచంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

## బంతిపూల ధరలు లేక రైతన్న దిగాలు



రామసముద్రం, అక్టోబర్ 6 ప్రభాతవార్త :

మండలంలోని బంతిపూలు వేసిన రైతులకు ధరలు లేక వారంరోజులుగా తమ్ముముఖం పడడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. వారం క్రితం రూ.20నుంచి 30ల వరకు ధరలు పలికేవి ఇప్పుడు బస్తాబంతిపూలు రూ.100లు పలుకుతున్నాయి. కిలో బంతి రూ3, 4లు పకడంతో రైతులు దిగాలు చెందుతున్నారు. పలు పంచాయితీల్లో తిరుమలరెడ్డిపల్లె, ఊలపాడు, చొక్కాండ్లపల్లె, చెంబకూరు, నారిగానిపల్లె, కాప్పల్లె, పంచాయితీలలో అధికంగా బంతిపూలు సాగు చేస్తారు. ప్రభుత్వం స్పందించి రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలని రైతులు కోరుతున్నారు. ప్రకృతిని నమ్ముకొని భూమిపై ఆదారపడి పంటలు వేస్తే అవి చేతికి అందకపోవడంతో దిగాలు చెందుతున్నారు. పూల రైతును ప్రభుత్వం ఆదుకోవాలని రైతులు కోరుతున్నారు.

## మిద్దిపై నుంచి పడి వ్యక్తి మృతి



మదనపల్లెక్రైం, అక్టోబర్ 6 ప్రభాతవార్త :

పుంగనూరు రోడ్డులోని అగ్గిపెట్టి ఫ్యాక్టరీ వద్ద కాపురం ఉన్న రమణ కుమారుడు శ్రీనివాసులు(45) కూలిపనులు చేసి జీవనం సాగించేవాడు. పట్టణంలోని రెడ్డప్పనాయుడు కాలనీలోని మిద్దిపై నిలబడి ముందున్న మునగచెట్టులోని మునక్కాయలు కోస్తుండగా ప్రమాదవశాత్తు జారి కిందపడ్డాడు. శ్రీనివాసులు తీవ్రంగా గాయపడ్డాడు. గమనించిన ఇంటి యజమాని మదనపల్లె జిల్లా ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్దారించారు. రెండవ పట్టణ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## బిటి కళాశాలలో ఉచిత కంటి శిభిరం

మదనపల్లెక్రైం, అక్టోబర్ 6 ప్రభాతవార్త :



బిటి కళాశాలలో డాక్టర్ అగర్వాల్స్ దృష్టి నయనధామ ఆసుపత్రి వారిచే ఉచిత కంటి క్యాంపు నిర్వహించారు. ఈ శిబిరంలో విద్యార్థులతో పాటు పట్టణ వాసులకు కంటి పరీక్షలు నిర్వహించారు. ఉదయం 10గంటలకు ప్రిన్సిపాల్ డాక్టర్ ఆనందరెడ్డి క్యాంపును ప్రారంభించారు. సుమారు 138మంది విద్యార్థులు, పట్టణ వాసులకు ఉచిత కంటి పరీక్షలు నిర్వహించారు. దృష్టి నయనదామ ఆసుపత్రి మేనేజర్ జగదీష్‌బాబు, మార్కెటింగ్‌మేనేజర్ ఇమ్మానుయేల్‌రాజ్, అప్టోమెట్రిక్ పల్లవి క్యాంపుకు విచ్చేసి కంటి పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ ఆసుపత్రిలో ఆరోగ్యశ్రీ, ఈహెచ్ఎస్, ఇన్సూరెన్స్ సౌకర్యం కలదని తెలిపారు. రెటీనా వైద్యం చేయడానికి తమ ఆసుపత్రిలో ప్రత్యేక సౌకర్యం కలదని తెలిపారు. రెండవ, నాలుగవ సోమవారం రెండుగంటల నుంచి రెటీనా పరీక్షలు నిర్వహిస్తారని తెలిపారు.కార్యక్రమంలో అధ్యాపకులు,డాక్టర్లు శ్రీదేవి,సిఎస్.శైలజ, చిన్నారెడ్డి, డి.శ్రీనివాసులు, కళాశాల సిబ్బంది, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యార్థులు ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలి

పులివెందుల, అక్టోబరు 06, ప్రభాతవార్త :



విద్యార్థులు సమయాన్ని సద్వినియోగం చేసుకుంటూ ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని శ్రీచైతన్య డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ ఎ.నారాయణరెడ్డి అన్నారు. కళాశాలలో శుక్రవారం ఫ్రెషర్స్‌డే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ మాట్లాడుతూ జూనియర్ విద్యార్థులకు సీనియర్స్ స్వాగతం పలకడం ద్వారా వారిలో స్నేహభావం పెంపొందుతుందన్నారు. విద్యార్థులు బాగా చదివి ప్రతిభ కనపరిచి తల్లిదండ్రులకు, అధ్యాపకులకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టరు వెంకట సుబ్బారెడ్డి, పి.రామసుబ్బారెడ్డి,నీరజ పాల్గొన్నారు.

## కార్యకర్తల సంక్షేమమే టీడీపీ ధ్యేయం

వేంపల్లె, అక్టోబరు 06, ప్రభాతవార్త :



కార్యకర్తల సంక్షేమమే టీడీపీ ధ్యేయమని తెదేపా మాజీ ఎమ్మెల్సీ మారెడ్డి రవీంద్రనాథరెడ్డి అన్నారు. ఇడుపులపాయ పంచాయతీ వీరన్నగట్టుపల్లె గ్రామంలో సీనియర్ టీడీపీ నాయకుడు కంతూరి సుబ్బరాయుడు అనారోగ్యానికి గురైన విషయం తెలుసుకున్న బీటెక్ రవి అక్కడికి వెళ్లి సుబ్బరాయుడు ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ధైర్యం చెప్పి ఆర్థికసాయం చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల ఇన్‌ఛార్జి మునిరెడ్డి, కావలి భానుకిరణ్‌రాయల్, బాబా, దర్బార్, చెన్నరాయుడు, యూనిట్ ఇన్‌ఛార్జి పోతిరెడ్డి శివ, చిన్నహుసేన్‌పీరా, కుమ్మరాంపల్లె రెడ్డెయ్య, లక్ష్మణ, గంగులయ్య, తదితరులు ఉన్నారు.

## అవార్డులు పనితీరుకు మచ్చుతునక



వేంపల్లె, అక్టోబరు 06, ప్రభాతవార్త :

ఉపాధ్యాయ వృత్తిలో ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులు పనితీరుకు మచ్చుతునకగా నిలుస్తుందని ఎంఈవో బండి వీరారెడ్డి అన్నారు. ఎస్టీయూఏపీ ఆధ్వర్యంలో శుక్రవారం వేంపల్లె జడ్పీ బాలుర ఉన్నత పాఠశాలలో జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీతలను ఘనంగా సన్మానించారు. ఎంఈవోలు బండి వీరారెడ్డి, స్టాలిన్‌ఐజాక్, సీనియర్ నాయకులు నరసింహారెడ్డి, రంగారెడ్డి, హెచ్ఎం శివమునెమ్మలు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. కష్టపడి పనిచేస్తూ వృత్తికి న్యాయం చేస్తున్నటువంటి సావిత్రమ్మ, కృష్ణయ్య, చంద్రమోహన్‌రెడ్డి, భాస్కర్‌రెడ్డిలను అధికారులు గుర్తించి జిల్లాస్థాయి అవార్డులు ప్రదానం చేయడం హర్షించదగ్గ విషయమని కొనియాడారు.

## సమాజంలో గౌరవ మర్యాదలను కాపాడాలి

కురబలకోట, అక్టోబర్ 6 ప్రభాతవార్త :

సమాజంలో ప్రతి ఒక్కరికి గౌరవ మర్యాదలు లభించేలా అవగాహన కల్పించాలని రీసోర్స్‌పర్సన్ డాక్టర్ వినచ్‌చంద్రీ అన్నారు. శుక్రవారం మిట్స్‌కళాశాలలో మూడు రోజులు పాటు నిర్వహించే ఇన్‌స్ట్రేక్టర్ యూనివర్శల్ టూమచ్ డెవలప్‌మెంటు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు అంతిమంగా సంతోషం ఐశ్వర్యవంతంగా జీవించాలని కోరుకొంటున్నారు. ప్రతి ఒక్కరికి భౌతిక సదుపాయాలతో పాటు సమాజంలో గౌరవ మర్యాదలు కూడాలభించాలని ఆకాక్షిస్తాననిఆయన తెలిపారు. వీటిపై అద్యాపకులు తరగతి గదుల్లో అవగాహన కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో జేఎన్‌టియు ప్రొఫెసర్ శేషమల్లేశ్వరమ్మ, రఘునాథ్, కళాశాల ప్రిన్సిపాల్ యువరాజ్, కోఆర్డినేటర్ జగదీష్‌బాబు, చంద్రమోహన్, అధ్యాపకులు పాల్గొన్నారు.

## చదువులోనే కాదు ఆటల పోటీలలో కూడా బేష్

కేవి.పల్లె, అక్టోబరు 06 ప్రభాతవార్తః



మండలంలోని గ్యారంపల్లె కళాశాల విద్యార్థులు రాష్ట్రస్థాయి ఆటల పోటీలకు ఎంపికైన ఐదుగురు విద్యార్థులు ఎంపికైనారు. తిరుపతిలోని ఎస్‌పీజేఎన్ఎమ్ హైస్కూల్ నందు 67వ ఎస్‌జీఎఫ్ ఆటల పోటీలు నిర్వహించి రాష్ట్ర స్థాయి పోటీలకు క్రీడాకారులు ఎంపికైనట్లు ఏపీ గురుకుల పాఠశాల విద్యార్థులు ఐదుగురు రాష్ట్ర స్థాయి పోటీలకు అర్హత సాధించారు. త్రోబాల్ నందు ఎస్.ఇబ్రహీం బాల్‌బ్యాడ్మింటన్ నందు వి.సుధీర్‌కుమార్, బి.శశివర్ధన్, టెన్నీకాయిట్ నందు ప్రభాస్, ఎస్.పవన్ ఎంపికైయ్యారు. వీరిని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.చెన్నకేశవులు, అధ్యాపకులు భూపతి, డాక్టర్ రామకష్ణ, రమాదేవి,శేఖర్, అన్నపూర్ణ, వెంకటరమణ, హరి, మస్తాన్‌వలి, బలరాం, సౌజన్య, రామకష్ణ అభినందించారు. తమ విద్యార్థులకు చక్కగా శిక్షణ ఇస్తూ రాష్ట్ర స్థాయి పోటీలకు అర్హత సాధించేందుకు కషిచేసిన ఫిజికల్ డైరెక్టర్‌ని ప్రిన్సిపాల్ ప్రత్యేకంగా అభినందించారు.

## మందకష్ణ మాదిగ పాదయాత్ర వాల్ పోస్టర్సు ఆవిష్కరణ



పీలేరు, అక్టోబరు 06 ప్రభాతవార్తః

మాన్యశ్రీ మందకష్ణ మాదిగ ఆలంపూర్ నుంచి హైదరాబాదు వరకు నిర్వహిస్తున్న పాదయాత్ర ను అక్టోబర్ 7వ తేదీన ఆలంపూర్ నుండి ప్రారంభిస్తున్న పాదయాత్ర వాల్ పోస్టర్సును ఎంఎస్‌పీ పీలేరు నియోజకవర్గ ఇన్‌ఛార్జి గండికోట వెంకటేష్ ఆధ్వర్యంలో ఆవిష్కరణ కార్యక్రమం పీలేరులోనిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా జిల్లా ఇన్‌ఛార్జి కేఎన్ రాజు మాదిగ వచ్చి ఆవిష్కరణ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ షెడ్యూల్ కులాల వర్గీకరణ సాదన కోసం గత 29 సంవత్సరాలుగా మందకష్ణ మాదిగ నాయకత్వంలో అలుపెరగని పోరాటం చేస్తుందని, అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లో వర్గీకరణ చేస్తామని హామీ ఇచ్చిన బాజాపా పార్టి నమ్మించి మోసం చేసిందని బాజాపాతో తాడోపేడో తేల్చుకోవడానికి చిట్టచివరిగా అన్నగారు పాదయాత్ర ప్రారంభిస్తున్నారని ఈ పాదయాత్రకు జిల్లాలోని నలుమూలల నుంచి మండలాల నుంచి ఎమ్మార్పీయస్ నాయకులు,, యువకులు పాదయాత్రకు తరలి రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఇన్‌ఛార్జి వెంకటేష్, ఎమ్మార్పీయస్ నాయకులు నాగేశ్వరరావు, చరణ్‌కుమార్, ఫైరోజుఖాన్, రాము, అనిల్ వంశీ, మనోహర్, దిలీప్, నాని,చందు తదితరులు పాల్గొన్నారు.

## కోడిగుడ్ల గోడౌన్ తనిఖీ చేసిన సీడీపీవో

కలికిరి, అక్టోబరు 6, ప్రభాతవార్త:



వాల్మీకిపురం ఐసీడీఎస్ పరిధిలోని అంగన్‌వాడీ సెంటర్లకు సరఫరా చేస్తున్న కోడిగుడ్ల గోడౌన్‌ను వాల్మీకిపురం సీడీపీవో భారతి ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కోడిగుడ్ల ర్యాక్‌లను పరిశీలించారు. అంగన్‌వాడీ నసెంటర్లకు పంపిణీ చేసే కోడిగుడ్లను కాంట్రాక్టర్లు నాణ్యత పాటించాలన్నారు. అదే విధంగా అంగన్‌వాడీ సెంటర్లకు సకాలంలో కోడిగుడ్లు సరఫరా చేయాలని ఆమె సూచించారు.

## సేంద్రీయ ఎరువులతో అధిక దిగుబడులు



కురబలకోట, అక్టోబర్ 6 ప్రభాతవార్త :

వ్యవసాయ రంగంలో రసాయన ఎరువులకు బదులు రైతులు సేంద్రీయ ఎరువులు వాడితే అధిక దిగుబడులు సాధించి ఆర్థికాభివృద్ది చెందవచ్చునని వ్యవసాయఅధికారి రాధ తెలిపారు. శుక్రవారం కురబలకోట గ్రామ సచివాలయం వద్ద ఆస్టినేషనల్ కార్యక్రమంలో భాగంగా వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో వివిధ స్టాల్స్‌ను ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వ్యవసాయంలో నూతన వంగడాలు, వాడకం, క్రిమిసంహారక మందులను వాడకం, సేంద్రీయ ఎరువుల గురించి రైతులకు అవగాహన కల్పించారు. వ్యవసాయ, హార్టికల్చర్, పట్టుపరిశ్రమ శాఖలు ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను ప్రజాప్రతినిధులు, రైతులు, అధికారులు తిలకించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి దస్తగిరిసాబ్, మండల ప్రత్యేక ఆహ్వానితులు, రమణారెడ్డి, ఆర్‌బికె ఛైర్మెన్ శివశంకర్‌రెడ్డి, మార్కెట్‌కమిటీ ఛైర్మెన్ ఉమాపతిరెడ్డి, సర్పంజ్ సుజాత, ఎంపిడిఓ దిలీఫ్‌కుమార్, పశువైద్యాధికారి నవీన్, గ్రామ సెక్రటరీ శేషగిరికుమార్, జడ్పిటిసి యసానుల్లా, ముస్తాక్, గ్రామ సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## నిమ్మనపల్లె జడ్పిహైస్కూల్‌లో ఎన్‌సిసి ప్రారంభం



నిమ్మనపల్లె, అక్టోబర్ 6 ప్రభాతవార్త :

నిమ్మనపల్లె మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం ఎన్‌సిసి ప్రారంభోత్సవం జరిగింది. ఈ ఎన్‌సిసి కార్యక్రమాన్ని ప్రధానోపాధ్యాయులు అంజాద్ అలీఖాన్, ఎన్‌సిసి చిత్తూరు సిఓ అజయ్‌ల చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా సిఓ మాట్లాడుతూ ఎన్‌సిసి విధి విధానాలపై ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో సిటిఓ వెంకటగోపాల్, పాఠశాల హెచ్ఎం, విద్యార్థులు పాల్గొన్నారు.

## మన ఆరోగ్యాన్ని మనమే పరిరక్షించుకుందాం



వాల్మీకిపురం, అక్టోబరు 06 ప్రభాతవార్తః

మన ఆరోగ్యాన్ని మనమే పరిరక్షించుకోవాలని ఎంపీడీఓ షబ్బీర్ అహ్మద్ అన్నారు. శుక్రవారం వాల్మీకిపురంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన గ్రామస్తుల సమావేశాన్ని ఉద్దేశించి సర్పంచి గంగులమ్మ మాట్లాడుతూ జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ద్వారా వైద్యపరీక్షలు చేయించుకుని మన ఆరోగ్యాన్ని కాపాడుకుందాం అన్నారు. ఆరోగ్య సురక్ష కార్యక్రమం పేరిట ప్రభుత్వాధికారులు, వైద్యులు మన ఇంటి వద్దకే వచ్చి వైద్యపరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను పంపిణీ చేస్తారన్నారు. అనంతరం గ్రామంలో 300 మందికి వైద్యపరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో విండో అధ్యక్షులు శ్రీధర్ రాయల్, ఉప సర్పంచి కేశవరెడ్డి, సీనియర్ వైకాపా నాయకులు ఆనంద్‌రెడ్డి, ఆర్‌బీకే ఛైర్మన్ నీళ్ల భాస్కర్, తహశీల్దారు ఫిరోజ్‌ఖాన్, వైద్య సిబ్బంది గ్రామస్తులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి రుణం తీర్చుకోలేనిది

బొజ్జావారిపల్లె గ్రామస్థులు



రైల్వేకోడూరు రూరల్, అక్టోబరు 6 ప్రభాతవార్త

రైల్వేకోడూరు మండలంలోని బొజ్జావారిపల్లె గ్రామస్థులు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చిత్రపటానికి గ్రామస్థులందరూ పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా శెట్టిబలిజలను బిసి జాబితాలోకి చేర్చడం పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నామని, ఈ కార్యక్రమం రైల్వేకోడూరు ఉపసర్పంచ్ తోట శివసాయి నేతృత్వంలో నిర్వహిస్తున్నామని అన్నారు. దాదాపు బొజ్జావారిపల్లె గ్రామంలో ఉన్న అన్ని కుటుంబాలవారు ఏకతాటిగా సిఎం జిందాబాద్, తోట శివసాయి జిందాబాద్ అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సుబ్బయ్య, మాజీ సర్పంచ్ సుబ్రమణ్యం, ఉపసర్పంచ్ దాడిశెట్టి సిద్దు రాయల్, తుపాకుల వెంకటసుబ్బయ్య, హరిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## జగనన్న సురక్ష రాష్ట్ర ప్రజలకు వరం



రైల్వేకోడూరు రూరల్, అక్టోబరు 6 ప్రభాతవార్త

రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఇటీవల ప్రవేశపెట్టిన జగనన్న సురక్ష కార్యక్రమం రాష్ట్ర ప్రజలకు వరమని అన్నమయ్య జిల్లా వ్యవసాయ సలహామండలి ఛైర్మన్ పంజం సుకుమార్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని బొజ్జావారిపల్లెలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్బంగా గ్రామంలోని ప్రతి ఇంటికి వెళ్లి సంబంధిత వైద్య సిబ్బంది వైద్యసేవలను అందజేస్తున్నారని ముఖ్యంగా ఆరోగ్యానికి పెద్దపీట వేస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చరిత్ర కలిగిన నాయకులని పార్టీలకతీతంగా కోట్లాది మంది ప్రజలకు చక్కటి ఆరోగ్యాన్ని అందించాలనే ముఖ్యమంత్రి ఆశయమని సుకుమార్‌రెడ్డి పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో రైల్వేకోడూరు ఉపసర్పంచ్ తోట శివసాయి వైద్యసిబ్బందితో పాటు గ్రామస్థులు మావిళ్ల సుబ్రమణ్యం, మావిళ్ల సుబ్బయ్య, సిద్దు, పలువురు పాల్గొన్నారు.

## ఐసిడిఎస్‌చే ఫుడ్ ఎగ్జిబీషన్ ఏర్పాటు



రామసముద్రం, అక్టోబర్ 6 ప్రభాతవార్త :

మండల పరిధిలోని మినికి గ్రామంలో జగనన్న సురక్ష కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమం ఐసిడిఎస్ చంద్రకాంతమ్మ ఆధ్వర్యంలో ఫుడ్ ఎగ్జిబీషన్ ఏర్పాటు చేశారు. ఈ ఎగ్జిబీషన్ ప్రజలను ఆకట్టుకొంది. పౌష్టికాహారం గురించి అవగాహన ఎంతో అవసరం గ్రామాల్లో లభించే ఆహర పదార్థాలతోనే చిరుధాన్యాలతో, మొలకెత్తిన విత్తనాలు, ఇతర ఆహార పదార్థాలు, రాగిరొట్టెలు, జొన్నరొట్టె, ఆకుకూరలు, పండ్లు మొదలగు పిండి వంటలు ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి కుసుమకుమారి, వైస్ ఎంపిపి రమణారెడ్డి, సర్పంచ్‌లు జమున, సుబ్బారెడ్డి, ఎంపిడిఓ నారాయణస్వామి, డిటి శ్రీనివాసరావు, డాక్టర్ లీల, నూరుల్లాఖాన్, సుబాష్, మాజీ కన్వీనర్ బాస్కర్‌గౌడు, రాధారెడ్డి, సృజనమూర్తి, గెవెన్న, చెంగారెడ్డి, రెడ్డప్పరెడ్డి, అంగన్‌వాడీ వర్కర్స్ ఇందిరమ్మ, శశికల, మాధవది, తదితరులు పాల్గొన్నారు.

## వగళ్లలో జగనన్న ఆరోగ్య సురక్ష వైద్యశిబిరానికి విశేష స్పందన



కేవి.పల్లె, అక్టోబరు 06 ప్రభాతవార్తః

మండలంలోని వగళ్ల సచివాలయ పరిధిలో కస్తూరిబా గాంధీ బాలికల గురుకుల పాఠశాల వద్ద శుక్రవారం నిర్వహించిన జగనన్న సురక్ష వైద్యశిబిరానికి విశేష స్పందన వచ్చింది. ఈశిబిరంలో 406 మంది కి వివిధ రకాల జబ్బులకు చికిత్సలు నిర్వహించారు. 110 మంది కి కంటి పరీక్షలు జరిపారు. వైద్యపరీక్షలు నిర్వహించిన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. వైద్యశిబిరానికి విచ్చేసిన వారికి భోజనవసతి కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ ఉపేంద్రరెడ్డి, ప్రత్యేకాధికారి విశ్వనాద్, సర్పంచి రెడ్డికాంతమ్మ, ఉప సర్పంచి నౌజియాబేగం, డాక్టర్ రేష్మా, రెడ్డిచైతన్య, మహమ్మద్ వసీం, హరి, జవహర్‌లాల్ నాయక్, బాబు, సీడీపీఓ రాజమ్మ, కేజీబీవీ స్పెషలాఫీసర్ శ్రావని, రామకొండారెడ్డి, వెంకటేశ్వర్లు, రఘునాథ్, సచివాలయ సిబ్బంది,వలంటీర్లు పాల్గొన్నారు.

## రైతులకు క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించాలి

– మద్దిరేవుల సుదర్శన్‌రెడ్డి



**లక్కిరెడ్డిపల్లె, అక్టోబరు 6, ప్రభాతవార్త:**

ప్రకృతి వ్యవసాయ సాగు పద్ధతులపై క్షేత్రస్థాయిలో సిబ్బంది రైతులకు అవగాహన కల్పించి తక్కువ ఖర్చుతో అధిక దిగుబడి సాధించేందుకు అవసరమైన మెలకువలు సూచించాలని అన్నమయ్య జిల్లా ఎంపీపీల సంఘం అధ్యక్షులు సుదర్శన్‌రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం ఎంపీడీవో సభాభవనంలో సంకల్ప సప్త కృషి మహోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ప్రకృతి వ్యవసాయంతో సాగు చేసిన కూరగాయలు, ఆకు కూరలు, పప్పు ధాన్యాలను పరిశీలించి రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సలహా మండలి సభ్యులు రవిరాజు, సయ్యద్ అమీర్, ఎంపీటీసీలు రాజారెడ్డి, దస్తగిరి, శంకర్ నాయుడు, లక్ష్మీ నారాయణ, సర్పంచులు జనార్దన్‌రెడ్డి, కల్యాణి, ప్రభాకర్‌రెడ్డి, మైనార్టీ నాయకులు చాన్‌బాషా, జాకీర్ తదితరులు పాల్గొన్నారు.

## పేద ప్రజలకు రక్ష జగనన్న ఆరోగ్య సురక్ష



**లక్కిరెడ్డిపల్లె, అక్టోబరు 6, ప్రభాతవార్త:**

పేద ప్రజలకు రక్ష జగనన్న ఆరోగ్య సురక్ష అని అన్నమయ్య జిల్లా ఎంపీపీల సంఘం అధ్యక్షులు మద్దిరేవుల సుదర్శన్‌రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని కురునూతలలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. సీఎం జగన్ నిరంతరం పేద కోసం శ్రమిస్తూ ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉండేందుకు పైసా ఖర్చు లేకుండా మెరుగైన వైద్యం అందించేందుకే జగనన్న సురక్ష అని తెలిపారు. ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ ఉదయ్‌శంకర్ రాజు, ఎంపీడీవో వెంకటరమణారెడ్డి, వ్యవసాయశాఖ సలహా మండలి సభ్యులు రవిరాజు, సీడీపీవో పద్మావతి, కోఆప్షన్ సభ్యులు సయ్యద్ అమీర్, ఉప సర్పంచ్ రాజారెడ్డి, ఎంపీటీసీలు అనిల్, జయరాం, ఈవోపీఆర్డీవో పట్నాయక్, కోనంపేట, దేవలంపల్లె పీహెచ్‌సీ వైద్యులు, ఆశా కార్యకర్తలు, అంగన్‌వాడీ, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## 24వ రోజుకు చేరుకున్న రిలే దీక్షలు



**జమ్మలమడుగు, అక్టోబరు 3, ప్రభాతవార్త:**

మాజీ సీఎం నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుకు ఎనిరసనగా చేపట్టిన రిలే నిరాహారదీక్షలు శుక్రవారానికి 24వ రోజుకు చేరుకున్నాయి. ఈ దీక్షలను జమ్మలమడుగు నియోజకవర్గ ఇన్‌ఛార్జి చదిపిరాళ్ల భూపేష్ సుబ్బరామిరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన వైకాపా ప్రభుత్వం అక్రమంగా అరెస్టు చేయడం దుర్మార్గమని తీవ్రంగా ఖండించారు. అనంతరం తెదేపా వ్యవస్థాపకుడు ఎన్టీఆర్ చిత్రపటానికి, శ్రీకృష్ణదేవరాయల విగ్రహానికి పూలమాలలు వేసి దీక్షలను ప్రారంభించారు. తాళ్లప్రొద్దుటూరు గ్రామం ఎంపీటీసీ పరిధి జమ్మలమడుగు టౌన్ నేతాజీ నగర్ యూత్ సభ్యులు టీసీ అంకిరెడ్డి, రాంప్రసాద్‌రెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, వేణుగోపాల్‌రెడ్డి, రాజేష్‌కుమార్‌రెడ్డి, శంకర్‌రెడ్డి సుబ్బరాయుడు, మధుసూదన్ గోవర్దన్, మహ్మద్ రఫీ, ఓబన్న తదితరులు కూర్చున్నారు. మాజీ ఎమ్మెల్సీలు నారాయణరెడ్డి, శివనాథరెడ్డి, రాష్ట్ర కార్యదర్శి రమణారెడ్డిలు సంఘీభావం తెలిపారు. కార్యక్రమంలో జమ్మలమడుగు ఎనియోజకవర్గ బలిజ సంఘం సోదరులు, తెదేపా నాయకులు, కార్యకర్తలు, దేవగుడి కుటుంబ అభిమానులు, నాయకులు పాల్గొన్నారు.

## జగనన్న ఆరోగ్య సురక్ష చారిత్రాత్మకం

ప్రత్యేక అధికారి ధనలక్ష్మి



**మదనపల్లె, అక్టోబర్ 6 ప్రభాతవార్త :**

జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం చారిత్రాత్మకమని ప్రత్యేక అధికారి ధనలక్ష్మి తెలిపారు. శుక్రవారం రూరల్ మండలంలోని కొండామర్రిపల్లెలో ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేక అధికారి మాట్లాడుతూ గతంలో ఎన్నడూ లేని విధంగా ముఖ్యమంత్రి పేదల ఆరోగ్యం కోసం జగనన్న ఆరోగ్య సురక్షకార్యక్రమం ప్రవేశపెట్టారన్నారు. ఈక్యాంపుల ద్వారా పేదలు ఆరోగ్య చికిత్సలు పొందడంతో పాటు వ్యాధుల నివారణకు మందులు కూడా ఇవ్వడం జరుగుతుందన్నారు. గ్రామాల్లో జరుగుతున్న జగనన్న సురక్ష ఆరోగ్య క్యాంపులను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఐసిడిఎస్ వారి ఆధ్వర్యంలో న్యూట్రిల్ స్టాల్స్ ను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ దీపా వేమారెడ్డి, ఎంపిడిఓ భానుప్రసాద్, ఆర్‌డబ్ల్యుఎస్ ఏఈ చందన, పిఆర్.రవీంద్రనాయక్, డాక్టర్ పర్వాన్‌ఖాన్, జాన్సీ లక్ష్మీ, వినయ్, మార్కెట్‌యార్డు డైరెక్టర్ తట్టిశ్రీనివాసులురెడ్డి, వైసిపి నాయకులు సిద్దల వేమారెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

## పేద ప్రజల సంక్షేమమే వైఎస్ జగన్ ధ్యేయం

**పులివెందుల, అక్టోబరు 06, ప్రభాతవార్త :**



పేద ప్రజల సంక్షేమమే వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ధ్యేయమని పులివెందుల మున్సిపల్ ఛైర్మన్ వరప్రసాద్, వైస్‌ఛైర్మన్ వైఎస్ మనోహర్‌రెడ్డిలు అన్నారు. పులివెందులలోని చిన్నన్నరూములు, నగరిగుట్ట ప్రాంతాల్లో శుక్రవారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం న్విహించారు. ఈ సందర్భంగా వారు ఇంటింటికి వెళ్లి ప్రతి ఒక్క కుటుంబానికి జగనన్న ప్రభుత్వంలో జరిగిన మంచిని వైఎస్ మనోహర్‌రెడ్డి ప్రజలకు తెలిపారు. భవిష్యత్తులో జరగబోయే ఎన్నికల్లో జగన్‌మోహన్‌రెడ్డి, అవినాష్‌రెడ్డిలకు మద్దతుగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనరు నరసింహారెడ్డి, వైస్‌ఛైర్మన్ హాఫీజ్, ఒతూరు రసూల్, కౌన్సిలర్లు, వైఎస్ఆర్‌సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రజలకు ఆరోగ్య రక్ష.. జగనన్న సురక్ష

– జాయింట్ కలెక్టర్ గణేష్‌కుమార్

**పెండ్లిమర్రి, అక్టోబరు 6, ప్రభాతవార్త:**

ప్రభుత్వం ప్రవేశపెట్టిన జగనన్న ఆరోగ్య సురక్ష ప్రజలకు ఆరోగ్య రక్ష అని జిల్లా జాయింట్ కలెక్టర్ గణేష్‌కుమార్ అన్నారు. మండలంలోని చీమలపెంట గ్రామ పంచాయతీలో శుక్రవారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం జరిగింది. ఇందులో భాగంగా జేసీ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. వైద్య శిబిరంలో స్పెషలిస్ట్ డాక్టర్లు రోగులకు ప్రత్యేక వైద్య పరీక్షలు నిర్వహించి వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. అవసరమైన వారికి ఆరోగ్యశ్రీ ద్వారా ఆపరేషన్లు కూడా చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ వైస్‌ఛైర్మన్ బాలయ్య, మండల కన్వీనర్ చంద్రారెడ్డి, తహసీల్దార్ ఉదయ్‌భాస్కర్‌రాజు, ఎంపీడీవో జగన్‌మోహన్‌రెడ్డి, డాక్టర్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పెరటి తోటలపై అవగాహన



**దువ్వూరు, అక్టోబరు 6, ప్రభాతవార్త:**

మండల పరిధిలోని సంగటితిమ్మాయపల్లె గ్రామంలో శుక్రవారం పెరటి తోటలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఇందులో మహిళలకు వనిపెంట కేవీకే కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త డా.విద్యారాణి పెరటి తోటల నుంచి వచ్చి కూరగాయలు తినడం వల్ల ఆరోగ్యంగా ఉంటారన్నారు. మహిళలు తమ పెరటి తోటలలో కీర, కాకర, సొర, చిక్కుడు తదితర పంటలు సాగు చేయడం ఆరోగ్య దాయకమన్నారు. ఈ సదస్సులో గ్రామంలోని 50 మంది మహిళలకు ఉచితంగా కూరగాయల విత్తనాలు పంపిణీ చేశారు.కార్యక్రమంలో రిలయన్స్ ఫౌండేషన్ అమీర్, శాస్త్రవేత్తలు సౌజన్య, లావణ్య తదితరులు పాల్గొన్నారు.

## నియోజకవర్గ తెదేపా శ్రేణులకు ముందస్తు బెయిల్‌తో ఊరట

**పీలేరు, అక్టోబరు 06 ప్రభాతవార్తః**

మాజీ సీఎం చంద్రబాబునాయుడు తంభళ్లపల్లె నియోజకవర్గం పర్యటనలో అంగళ్ల వద్ద అల్లర్లు అక్రమ కేసులలో ఆరోపణలు ఎదుర్కొంటున్న నియోజకవర్గ తెదేపా శ్రేణులుకు హైకోర్టు తీర్పుతో ముందస్తు బెయిల్ మంజూరు కావడంతో కాస్త ఊరట లభించింది. తెదేపా అధినేత మాజీ సీఎం ప్రధాన ప్రతిపక్షనేత నారా చంద్రబాబునాయుడు సాగునీటి ప్రాజెక్టుల విధ్వంసం యుద్ధభేరి కార్యక్రమంలో భాగంగా ఉమ్మడి చిత్తూరు జిల్లాలో చెలరేగిన అల్లర్ల ఘటనలో ముదివేడు పోలీసు స్టేషన్‌లో పీలేరు నియోజకవర్గ తెదేపా శ్రేణులపై కేసు నమోదుచేయడంతో వారు కొద్ది రోజులుగా అజ్ఞాతంలోకి వెళ్లారు. వారికోసం ముందస్తు బెయిల్ కోసం ప్రయత్నించడంతో గత నెల 29న విచారణ చేపట్టిన హైకోర్టు అక్టోబరు 5 వరకు బాధితులను అరెస్టుచేయవద్దని ఆదేశాలు ఇచ్చింది. ఈనెల 5న గురువారం విచారణ జరగాల్సి ఉండగా సమయాభావం లేని కారణంగా శుక్రవారం ఆరుకు వాయిదా పడింది. శుక్రవారం హైకోర్టు ముందస్తు బెయిల్ మంజూరు చేయడంతో తెదేపా శ్రేణులు వారి కుటుంబాల్లో ఆనందోత్సవాలు వెల్లువిరిశాయి. అన్నీ తానై కార్యకర్తలకు అండగా ఉండి చేయూతనిచ్చి ఆదుకున్న తెదేపా జాతీయనేత నల్లారి కిశోర్‌కుమార్‌రెడ్డికు బాధితులు వారి కుటుంబ సభ్యులు దన్యవాదాలు తెలిపారు.

## ప్రజల చెంతకే వైద్యసేవలు

– వైస్ ఎంపీపీ యదుభూషణ్‌రెడ్డి

**గాలివీడు, అక్టోబర్ 6(ప్రభాతవార్త):**



రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఎంతో ప్రతిష్ఠాత్మకంగా ప్రజారోగ్యంపై ప్రత్యేక దృష్టి సారించి ప్రజల చెంతకే వైద్యసేవలు అందిస్తున్నారని మండల వైకాపా అధ్యక్షులు, వైస్ ఎంపీపీ మిట్టపల్లి యదుభూషణ్‌రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని గోరాన్‌చెరువు గ్రామ సచివాలయం దగ్గర నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. గ్రామ సచివాలయం వద్ద జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరం గ్రామ సర్పంచ్ దీప్తిల ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వైస్ ఎంపీపీ యదుభూషణ్‌రెడ్డి మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందించడంతో పాటు నిరుపేదలు సైతం ధనికులతో సమానంగా కార్పొరేట్ వైద్యం అందించాలని డాక్టర్ వైఎస్ఆర్ ఆరోగ్యశ్రీ పథకం అమలు చేస్తున్నారని ప్రతి కుటుంబం సంపూర్ణ ఆరోగ్యంతో ఉండాలని తద్వారా వారి జీవితాలలో వెలుగులు నింపడమే జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యమని తెలిపారు. ఈ శిబిరంలో అత్యధికంగా 424 మందికి వైద్య పరీక్షలు నిర్వహించడం జరిగిందని వైద్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ-2 శ్రీనివాసులు, ఎంపీడీఓ శేఖర్‌నాయక్, మాజీ సర్పంచ్ నాగిరెడ్డి, మాజీ ఎంపీటీసీ చిన్నరెడ్డి, మండల జేసీఎస్ కన్వీనర్ వెంకటరెడ్డి, ఉపసర్పంచ్ అంజలి, పంచాయతీ సెక్రటరీ సరోజమ్మ, వైసీపీ నాయకులు వెంకటాద్రి, బ్రహ్మానందరెడ్డి, వెంకటశివారెడ్డి, శివగంగిరెడ్డి, పలువురు గ్రామ వైసీపీ నాయకులు, కార్యకర్తలు, ఏఎన్ఎంలు, ఆశావర్కర్లు, వలంటీర్లు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఆలయాలకు, మసీదులకు ఎంపీ మిథున్‌రెడ్డి ఆర్థిక సాయం

ఎమ్మెల్యే చింతల చేతుల మీదుగా నిధులు పంపిణీ



**వాల్మీకిపురం, అక్టోబరు 06 ప్రభాతవార్తః**

వాల్మీకిపురం మండలంలోని ఆలయాలు, మసీదుల అభివద్ధికి రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డి సొంత నిధులను వితరణగా అందజేశారు. వారం క్రితం ఆయన వాల్మీకిపురం పట్టణంలో పర్యటించిన సందర్భంగా ఇచ్చిన హామీ మేరకు ప్రకటించిన ఆర్థికసహాయాన్ని శుక్రవారం కలికిరిలో పీలేరు ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి చేతులు మీదుగా ఆలయాలకు, మసీదుల కమిటీ సభ్యులకు అందజేశారు. ఇందులో భాగంగా వాల్మీకిపురం కోనేటి వీధిలోని మసీదు నిర్మాణానికి రూ.రెండు లక్షలు గాంధీపేటలోని శ్రీరామాలయానికి రూ.లక్ష , ఇందిరమ్మ కాలనీలోని శ్రీరాములవారి ఆలయం , విఠలంలోని శ్రీకష్ణుడి ఆలయానికి రూ.50వేలు చొప్పున పునుగుపల్లెలోని శ్రీబోయకొండ గంగమ్మ ఆలయానికి రూ.25వేలు నిధులను అందజేశారు. అలాగే వాల్మీకిపురం పట్టణం నాయక వీధికి చెందిన పీఎం బావాజాన్ ఇద్దరు పిల్లలు వ్యాధులతో బాధపడుతుండడంతో రూ.10వేలు ఆర్థికసాయం చేశారు. ఈకార్యక్రమంలో ఎంపీ మిథున్‌రెడ్డి, వ్యక్తిగత సహాయకులు కష్ణమరాజు, దస్తగిరి, రాష్ట్ర ఉర్దూ అకాడమి డైరెక్టర్ అబ్దుల్ కలీమ్, వైసీపీ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు రవి ఆలయాలు, మసీదుల కమిటీ సభ్యులు రఘు, వెంకటరమణ, సునీల్ , రెడ్డెప్ప, చాంద్‌బాషా, అష్రఫ్, జర్రావారిపల్లె సర్పంచి ముని భాస్కర్, మాజీ సర్పంచి చంద్ర, నాయకులు అక్బర్ అఈ, హుస్సేన్, వెంకటముని శ్రీనివాసులురెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## చిరు దాన్యాలతో సంతోషకర ఆరోగ్యం

పంజం, ధ్వజారెడ్డి



**రైల్వేకోడూరు రూరల్, అక్టోబరు 6 ప్రభాతవార్త**

రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చిరు దాన్యాల ద్వారా సంపూర్ణ ఆరోగ్యాన్ని ఏర్పాటు చేసేందుకు ప్రకృతి వ్యవసాయాన్ని ఏర్పాటు చేస్తున్నారని, తక్కువ ఖర్చుతో ఎక్కువ ఆదాయం కలిగి ఉండేవిధంగా పథకాలను ఏర్పాటు చేశారని అన్నమయ్య వ్యవసాయ సలహామండలి ఛైర్మన్ పంజం సుకుమార్‌రెడ్డి, మండల ఉపాధ్యక్షులు రామిరెడ్డి ధ్వజారెడ్డి అన్నారు. శుక్రవారం రైల్వేకోడూరు మండలంలోని కె.బుడుగుంటపల్లెలో కృషి మహోత్సవం కార్యక్రమాన్ని, వ్యవసాయ అనుబంధ సంస్థల ద్వారా ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ముఖ్యంగా ఎపిసిఎన్ఎఫ్ వారు ప్రత్యేక స్టాల్స్‌ను ఏర్పాటు చేసి వ్యవసాయదారులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సుకుమార్ రెడ్డి, ధ్వజారెడ్డిలు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రకృతి వ్యవసాయానికి అధిక ప్రాధాన్యత కల్పించారని ముఖ్యంగా రైతులు తక్కువ ఖర్చుతో ఎక్కువ ఆదాయం వచ్చేవిధంగా ప్రకృతి వ్యవసాయాన్ని ఆదాయ వనరుగా కొనసాగించాలనే ఉద్దేశ్యంతో పలురకాల సబ్సిడీలను ముఖ్యమంత్రి ఏర్పాటు చేశారని వారు పేర్కొన్నారు. అదేవిధంగా పశుసంవర్ధకశాఖ, మైక్రో ఇరిగేషన్, వ్యవసాయశాఖ, ఉద్యానశాఖల ద్వారా రైతులకు పలురకాల సూచనలను, సలహాలను అందజేశారని, వీటిద్వారా రైతులు సబ్సిడీలను వినియోగించుకుని చక్కటి ఆదాయ వనరులను సమకూర్చుకునేవిధంగా రైతులు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వెంకటరెడ్డి, జడ్‌పిటిసి పాలెంకోట రత్నమ్మ, పశువుల డాక్టర్ సురేష్, ఉద్యానశాఖ అధికారి, వ్యవసాయశాఖ ఎడి కవిత, వ్యవసాయాధికారి సుధాకర్‌తో పాటు పలువురు వ్యవసాయ రైతులు పాల్గొన్నారు.

## ప్రజా ఆరోగ్య పరిరక్షణే ధ్యేయం : ఎమ్మెల్యే



**కురబలకోట, అక్టోబర్ 6 ప్రభాతవార్త :**

జగనన్న ఆరోగ్య సురక్ష పథకం ద్వారా అందరి ఆరోగ్య పరిరక్షణే తమ ప్రభుత్వ ధ్యేయమని తంబళ్లపల్లె ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్‌రెడ్డి అన్నారు. శుక్రవారం ముదివేడు గ్రామ సచివాయం వద్ద జననన్న ఆరోగ్యసురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తోందని ప్రజలందరూ వివిధ రకాల ఆరోగ్య సమస్యలపై పరీక్షలు చేయించుకొని ఉచితంగా మందులు తీసుకోవాలన్నారు. ఇలాంటి కార్యక్రమాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ శిబిరంలో ఎముకలు, కంటిపరీక్షలు వివిధ రకాల జబ్బులకు వైద్యాధికారుల శ్రీధర్ పరీక్షించి ఉచితంగా మందులను, కంటిఅద్దాలను కూడా పంపిణీ చేశారు. తదితర పల్లెలకు చెందిన 623మందికివైద్యపరీక్షలు నిర్వహించినట్లు వైద్యాధికారి శ్రీధర్ తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే వైద్యపరీక్ష రిపోర్టులను ప్రజలకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి దస్తగిరిసాబ్, మండల ప్రత్యేక ఆహ్వానితులు బైసాని చంద్రశేఖర్‌రెడ్డి, ఆర్‌బికె ఛైర్మెన్ శివశంకర్‌రెడ్డి, వ్యవసాయ మార్కెట్ ఛైర్మెన్ ఉమాపతిరెడ్డి, సర్పంచ్ సెహనాజ్‌బేగం, వైసిపి రాయల్‌బ్రదర్స్ సిరోజ్,అంజాద్‌ఖాన్‌లు, ఎంపిడిఓ దిలీఫ్‌కుమార్,సెక్రటరీ, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## బుల్లెట్ సౌండ్ వినిపించిందా... రాజంపేటలో మటాస్

**రాజంపేట అర్బన్, అక్టోబరు 6 ప్రభాతవార్త**



విపరీతమైన శబ్ద కాలుష్యం చేస్తూ జనాన్ని ఇబ్బంది పెడుతున్న బుల్లెట్ వాహనాల యజమానులపై అర్బన్ పోలీసులు ఉక్కుపాదం మోపారు. గత కొంతకాలంగా రాజంపేటలో బుల్లెట్ వాహన దారులు విపరీతమైన సౌండ్, విచిత్రమైన శబ్దాలతో ఇబ్బందులు పెడుతున్నారు. పలుమార్లు పోలీసులు హెచ్చరించినా ఖాతరు చేయని పరిస్థితి. దీంతో అర్బన్ సిఐ నరసింహారావు బుల్లెట్ వాహనా లపై ఉక్కుపాదం మోపారు. బైకులను సీజ్ చేసి వాటి సైలెన్సర్లను నడిరోడ్డుపై రోడ్ రోలర్‌తో తొక్కించారు. ఇకమీదట పట్టణంలో మోటారు బైకులకు సైలెన్సర్లు శబ్దం చేసేలా చేస్తే వాహన యజమానులపై కేసు నమోదు చేసి బైకులను సీజ్ చేస్తామని హెచ్చరించారు. మొదటి తప్పు కింద ప్రస్తుతం సైలెన్సర్లను మాత్రమే తొలగిస్తున్నామని పేర్కొన్నారు.

## రాజా మృతదేహానికి నివాళులర్పించిన యల్లటూరు శ్రీనివాసరాజు

**నందలూరు, అక్టోబరు 6 ప్రభాతవార్త**



నందలూరు పంచాయతి పేటగడ్డ ప్రాంతానికి చెందిన సోమిశెట్టి శంకర, శోమిశెట్టి సురేష్ పెద్దమ్మ కుమారుడైన సోమిశెట్టి రాజా(35) అనారోగ్య కారణాలతో మృతిచెందారు. రాజా మరణవార్త తెలిసిన వెంటనే రాజంపేట జనసేన నాయకులు యల్లటూరు శ్రీనివాసరాజు వారి స్వగృహానికి వచ్చి రాజా పార్థివదేహానికి నివాళులర్పించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియేశారు. అకాల మరణం చెందిన రాజాకు భార్య, ఇద్దరు కుమార్తెలు, కుమారుడు ఉన్నారు. ముగ్గురు పిల్లలు 7 సంవత్సరాల లోపు పిల్లలే. మృతుడు రాజా ఆటో నడుపుకుంటూ భార్యా పిల్లలను పోషించుకుంటూ జీవనం సాగించేవాడు. చిన్నవయస్సులో భర్తను కోల్పోయిన, తండ్రిని కోల్పోయిన పిల్లలను చూసిన వారు తీవ్ర విషాదంతో కన్నీటిపర్యంతమయ్యారు. ఈ కార్యక్రమంలో నందలూరు మాజీ జడ్‌పిటిసి యల్లటూరు శివరామరాజు, సింగంశెట్టి నరేంద్ర, నాసిర్‌ఖాన్, మౌలా, పివిఆర్ కుమార్, నందలూరు జనసేన నాయకులు గురివిగారి వాసు, సోమిశెట్టి సురేష్, శంకర, తదితరులు పాల్గొన్నారు.

## మద్యం సీసాలు స్వాధీనం

**దువ్వూరు, అక్టోబరు 6, ప్రభాతవార్త:**

మండల పరిధిలోని శాస్త్రపల్లె గ్రామంలో ఎటువంటి లైసెన్సు లేకుండా మద్యం విక్రయిస్తున్న వెంకటరమణను అదుపులోకి తీసుకొన్నట్లు ఎస్సై శ్రీనివాసులు తెలిపారు. ఇతని వద్ద నుంచి 8మద్యం సీసాలు స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

## జగన్‌పై నిరాహార దీక్షలో మండిపడ్డ కూచివారిపల్లె మహిళలు



**రాజంపేట అర్బన్, అక్టోబరు 6 ప్రభాతవార్త**

అరాచక పాలనతో రాష్ట్రాన్ని అరాచక ఆంధ్రప్రదేశ్‌గా మార్చిన ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పోవాలి... చంద్రబాబు రావాలంటూ కూచివారివాపల్లె మహిళలు గళమెత్తారు. శుక్రవారం తెలుగుదేశంపార్టీ చేస్తున్న నిరాహార దీక్షలు శుక్రవారం నాటికి 24 రోజులు చేరాయి. ఈ సందర్భంగా మండలంలోని కూచివారిపల్లెకు చెందిన ప్రతి ఇంటి నుంచి ఓ మహిళ హాజరై దీక్షా శిబిరంలో కూర్చుకున్నారు. జగన్ మానవత్వంలేని మనిషి అని మండిపడ్డారు. మహిళలని కూడా చూడకుండా ఆందోళనలో అధికారులు దారుణంగా ప్రవర్తిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో కూచివారిపల్లె మాజీ ఎంపిటిసి దగ్గుపాటి విజయమ్మ, అమ్మినేని రమాదేవి, గోనిగుంట పుష్పలత, దగ్గుపాటి లలితమ్మ, పతకమూరి కామాక్షమ్మ, లింగుట్ల పూర్ణిమతో పాటు అసెంబ్లీ ఇన్‌ఛార్జి బత్యాల చెంగల్‌రాయు లు, గ్రామీణ అధ్యక్షులు గన్నే సుబ్బనరసయ్యానాయుడు, మాజీ మార్కెట్‌కమిటి ఉపాధ్యక్షుడు మల్లికార్జుననాయుడు, వెంకటేశ్వర్లు, అమ్మినేని వెంకటయ్య, తదితరులు పాల్గొన్నారు.

## కడప జిల్లా వక్ఫ్‌బోర్డు డైరెక్టర్ ఉమ్మర్ బాషా

– ఎమ్మెల్సీ మున్సిపల్ ఛైర్మన్‌నుసత్కరించిన డైరెక్టర్ ఉమ్మర్ బాషా



**బద్వేలు అర్బన్, అక్టోబరు 6, ప్రభాతవార్త:**

కడప జిల్లా వైసీపీ వక్ఫ్‌బోర్డు డైరెక్టర్‌గా నియమితులైన షేక్ మహ్మద్ ఉమ్మర్ బాషా శుక్రవారం పలువురు మైనార్టీ నాయకులతో కలిసి ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి వ్యవసాయ మార్కెట్ మాజీ వైస్ ఛైర్మన్ కల్లూరు రమణారెడ్డి, మున్సిపల్ ఛైర్మన్ వాకమల్లు రాజగోపాల్‌రెడ్డి, పలువురు నాయకులు పుష్పగుచ్ఛం అందించి గజమాల, శాలువాలతో ఘనంగా సత్కరించారు. అనంతరం ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి, వక్ఫ్‌బోర్డు డైరెక్టర్‌గా నియమితులైన ఉమ్మర్ బాషాను శాలువా, పూలమాలతో సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ షేక్ మహ్మద్



ఉమ్మర్ వైసీపీ అన్ని కార్యక్రమాల్లో పాల్గొంటూ పార్టీ బలోపేతానికి కృషి చేయడం జరిగిందన్నారు. పార్టీలో వారు చేసిన సేవలను గుర్తించి వారికి కడప జిల్లా వైసీపీ వక్ఫ్‌బోర్డు డైరెక్టరుగా నియమించడం జరిగిందన్నారు. రాబోవు ఎన్నికల్లో పార్టీ బలోపేతానికి కృషి చేస్తూ ప్రభుత్వ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు కృషి చేయాలన్నారు. అనంతరం ఉమ్మర్ బాషా మాట్లాడుతూ వైసీపీలో తమ సేవలు గుర్తించి ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి, ఎమ్మెల్యే డా.సుధా, మున్సిపల్ ఛైర్మన్ రాజగోపాల్‌రెడ్డి, అడాఛైర్మన్ గురుమోహన్, స్టేట్ టూరిజం కార్పొరేషన్ డైరెక్టర్ అల్లాబకాస్‌తో పాటు పలువురు నాయకుల సహకారంతో తనకు ఈ పదవి రావడం సంతోషకరమని వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం స్టేట్ డైరెక్టర్ అల్లాబకాష్, పుత్తా శ్రీరాములు, ప్రభాకర్‌రెడ్డి నారాయణరెడ్డి, కౌన్సిలర్ సి.వెంకటేశ్వర్లు, ఉమా ట్రావెల్స్ బాషా, ఉమాస్టీల్ మహబూబ్ బాషా, నూరుల్లా, షంషీర్ (తాజ్), కరిముల్లా, గౌస్, ఖాదర్‌బాషా, హైదర్‌బాషా, చాంద్‌బాష, మహబూబ్‌బాషా, జానీ బాషా, గౌస్‌పీర్ ఏజాస్‌తో పాటు పలువురు మైనార్టీ నాయకులను మర్యాదపూర్వకంగా కృతజ్ఞతలు తెలిపారు.

## రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలు

**దువ్వూరు, అక్టోబరు 6, ప్రభాతవార్త:**



మండల పరిధిలోని పుల్లారెడ్డిపేట పెట్రోలుబంకు వద్ద కడప-కర్నూలు జాతీయ రహదారిపై శుక్రవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలయ్యాయి వివరాలిలా ఉన్నాయి. కర్నూలు నుంచి కడపకు వెళ్తున్న కారు అదుపు తప్పి 3 పల్టీలు కొట్టడంతో కారులో ప్రయాణిస్తున్న గౌతం, స్వామిలకు గాయాలయ్యాయి. ఇరువురిని చికిత్స నిమిత్తం ప్రొద్దుటూరు ఆసుపత్రికి తరలించారు. సంఘటనా స్థలాన్ని దువ్వూరు పోలీసులు పరిశీలించారు.

## విద్యుత్తు సమస్యలపై పరిశీలన

**జమ్మలమడుగు, అక్టోబరు 6, ప్రభాతవార్త:**



జమ్మలమడుగు పట్టణంలోని ఎస్సీ కాలనీలో విద్యుత్తు సమస్యలపై బీజేపీ నాయకులు మేకల ఆంజనేయులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఏపీ ఎస్పీడీసీ ఎల్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ శ్రీ నివాస్‌రెడ్డి స్పందించి నేరుగా ఎస్సీ కాలనీకి వచ్చి సమస్యలపై ఆరా తీసి ఏడీ, ఏఈలతో కలిసి విద్యుత్తు సమస్యలను గుర్తించి కాలనీ వారితో మాట్లాడి తొం దరలోనే సమస్యలు లేకుండా చూస్తామని తెలిపారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు ఎద్దులయ్య, చెవిటి బాలస్వామి, తులసీ కాంత్, గణేష్, రాజా పాల్గొన్నారు.


వార్త



ప్రభాతవార్త న్యూస్ నెట్‌వర్క్

**విలేకర్లు కావలెను**

తెలుగు దినపత్రిక రంగంలో అందరి మన్ననలు పొంది పాఠకుల హృదయాలను దోచుకున్న వార్త దినపత్రిక నందు విలేకర్లుగా పనిచేయుటకు ఉత్సాహవంతులైన యువకులు కావలెను

**కావలసిన సెంటర్లు**

అన్నమయ్య జిల్లా : బి.కొత్తకోట, పెద్దతిప్పసముద్రం, ములకలచెరువు, చిట్వేలి

వైఎస్ఆర్ జిల్లా : ముద్దనూరు, యర్రగుంట్ల, మైలవరం, పెద్దముడియం, బద్వేల్ రూరల్, జమ్మలమడుగు రూరల్, వల్లూరు, చెన్నూరు

ఇంటర్వ్యూ తేది : 07-10-2023

మీ పూర్తి బయోడేటాతో క్రింది చిరునామాలో సంప్రదించలరు

వార్త కార్యాలయం, హౌసింగ్ హోర్డు కాలనీ, కడప.
సెల్ : 9848787289, 9491490468.